ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారం, జూన్ 17, 2013

పంతొమ్మిదవ సమావేశము, సంపుటము I, నెంబరు. 1

విజయనామ సం. జ్యేష్ఠ శు. 9

**MONDAY, THE 17 TH JUNE, 2013**

**NINETEENTH SESSION, VOLUME I, NO.1**
**27TH JYESHTHA, 1935 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్. విజయరాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి టి. సత్యవేదకుమారి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |

| | | |
|---|---|---|
| | | శ్రీమతి పి. శివదీక్ష |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | – – – |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## సోమ వారం, జూన్ 17, 2013

## అధికార నివేదిక

## విషయ సూచిక

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానాలు.
3. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు.
4. శాఖా సంబంధిత స్థాయిసంఘాల (2013-14) నివేదిక సమర్పణః
    1. గ్రామీణాభివృద్ధిపై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.
    2. అడవులు, పర్యావరణంపై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.
    3. మానవ వనరులపై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.
    4. మౌలిక సదుపాయాల అభివృద్ధి – II పై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.
5. ( 2013-14) సంబంధిత స్థాయీ సంఘాల నివేదికలను సభా సమక్షంలో ఉంచుట.
    1. సంక్షేమంపై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.
    2. రెవెన్యూపై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.
    3. నీటిపారుదల శాఖా సంబంధిత స్థాయీ సంఘం.
6. పిటీషన్స్.
7. ప్రత్యేక ప్రస్తావన.

సభా కార్యక్రమం.

8. లఘు చర్చ.

ఎస్‌సి.ఎస్‌టి. ఉపప్రణాళిక అమలు కోసం తీసుకున్న చర్యల గురించి.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2013, జూన్ 17వ తేది, సోమ వారం,**

**పంతొమ్మిదవ సమావేశపు మొదటి రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR.CHAIRMAN: I welcome all the following new Members to the House.

1) Sri Yanamala Ramakrishnudu
2) Sri Kalidindi Ravikiran Varma
3) Sri Boddu Nageswara Rao
4) Sri K. Swamy Goud
5) Sri Gade Srinivasulu Naidu
6) Sri Paturi Sudhakar Reddy
7) Sri Poola Ravinder
8) Sri Kolagatla Veerabhadra Swamy
9) Sri Mohammed Ali Shabbir
10) Sri T. Santosh Kumar
11) Smt. Lakshmi Siva Kumari Angoori
12) Smt. Pamidi Samanthakamani
13) Sri Mohammed Saleem
14) Sri Mohammed Mahmood Ali
15) Sri Appa Rao Adireddy

మీరంతా సభ సక్రమంగా నడవడానికి సహకరించాలి. అందరికీ శుభాకాంక్షలు. Today, I have received five adjournment motion notices.

## 1.వాయిదా తీర్మానాల తిరస్కరణ

The first adjournment motion notice given by Sri Vullolla Gangadhar Goud and others regarding need to discuss about the erratic power supply in the State to Agriculture, Domestic and Industries causing lot of discomfort to the public and also incurring loss of revenue to the Government, is disallowed.

The second adjournment motion notice given by Sri P.J. Chandra Shekar Rao Garu regarding need to discuss about the attacks on Telangana activists, Police raids on Makdhoom Bhavan and A.I.T.U.C Offices, Indiscriminate Laticharge by Police and Arrests of leaders in connection with Chalo Assembly programme, is disallowed.

The third adjournment motion notice given by Sri K. Swamy Goud Garu regarding the need to adopt a resolution on separate Telangana State and arrests made by Police in connection with Chalo Assembly programme, is disallowed.

The fourth adjournment motion notice given by Sri Kapilavai Dileep Kumar Garu, regarding need to discuss about the Excise Police force used to prevent Chalo Assembly programme and arrests of several important leaders in Hyderabad and Telangana District, is disallowed.

The fifth and the last adjournment motion notice given by Sri M.V.S. Sarma Garu and others regarding need to discuss about the presenting Reports of Departmentally related Standing committees Chaired by M.L.Cs to the Assembly bypassing A.P. Legislative Council amounting to gross disrespect to the Legislative Council, is also disallowed.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) : అధ్యక్షా, రూల్స్‌ను పాటించాలని అందరికీ చెప్పి ప్రభుత్వమే ఆ రూల్స్‌ను పాటించలేదు. మన సభ మొత్తానికి ఇది చాలా అవమానకరం. ఈ శాసనపరిషత్తు నుంచి నలుగురు సభ్యులు డిపార్టుమెంటల్ స్టాండింగ్ కమిటీలకు ఛైర్మన్లుగా నియమించబడ్డారు. వారు ఆ నివేదికలను తొలుత మన శాసనపరిషత్తుకు సమర్పించిన తరువాత వాటిని శాసనసభకు పంపించవలసి ఉంది. కానీ, మన సభతో నిమిత్తం లేకుండా ఆ సభలో వాటిని సమర్పించారు. ఆ వివరాలన్నీ పత్రికలు కూడా ప్రచురించాయి. ఇది మన సభకు చాలా తీరని అవమానంగా భావిస్తున్నాను. ముందుగా ఈ సంగతి తేల్చిన తరువాత మిగతా అజెండా గురించి చర్చించాలని నేను కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి ( స్థానికసంస్థలు ) : అధ్యక్షా, సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్.శర్మగారు చెప్పినట్లు ఇది ఈ సభకు, మాకు, మీకు అవమానకరమైన పరిస్థితి. మన సభనుంచి నలుగురు సభ్యులకు స్టాండింగ్ కమిటీ ఛైర్మన్లుగా అవకాశమిచ్చారు. సభ ప్రారంభమైన రోజు మొట్టమొదటగా ఆ స్టాండింగ్ కమిటీ రిపోర్టులను ఈ సభలో చదవాలని రూల్స్‌లో కూడా ఉంది. దానిని ఎందుకు అతిక్రమించారు? ఎవరు అతిక్రమించారు? దానికి గల కారణాల గురించి సమాధానం ఎవరు చెబుతారు? ప్రభుత్వం చెబుతుందా? ఛైర్మన్‌గా మీరు చెబుతారా? స్పీకర్ చెబుతారా? ఈ విధంగా ఈ సభకు అవమానం జరుగుతూ ఉంటే ఈ సభలో ఉన్నా, లేకున్నా ఒక్కటే. పదవులు, మనుషులు ముఖ్యం కాదు. గౌరవం అనేది ముఖ్యం. సభ్యులైన మనకు గౌరవం లేనపుడు ఈ సభ ఎందుకు?

అసెంబ్లీ సమావేశాలు, కౌన్సిల్ సమావేశాలు రెండూ ఒకేసారి ప్రారంభం కావలసి ఉన్నప్పటికీ ఆ విధంగా ఎందుకు ప్రారంభం కాలేదు? దానికి గల కారణాలు ఏమిటి? ఈ విషయంలో ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకున్నదా? మీరు ఏమైనా నిర్ణయం తీసుకున్నారా? అసెంబ్లీ స్పీకర్ ఏమైనా నిర్ణయం తీసుకున్నారా? ఈ ప్రశ్నలకు కూడా సమాధానాలు చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్: మీరు ఒక కమిటీకి ఛైర్మన్ కదా!

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, నేను ఒక కమిటీ ఛైర్మన్ అనే చాలా బాధపడుతున్నాను. ఒక కమిటీ ఛైర్మన్‌గా ఈ సభ ప్రారంభమైన రోజు మొట్టమొదటగా ఈ సభలో రిపోర్టు చదివే అవకాశం నాకు వస్తుందని నేను భావించాను. కానీ నాకన్నా ముందే అసెంబ్లీలో ఆ రిపోర్టును సమర్పించారు. ఈ రోజు ఇక్కడ పెట్టామని చెప్పారు. ఆ రిపోర్టును ఇంతకుముందే ఆ సభలో సమర్పించిన తరువాత ఇక ఏముంటుంది? లేని సాంప్రదాయాలను ఈ సభలో కొత్తగా తీసుకువస్తున్నారు. దేశంలో ఎక్కడా లేదు, అగ్రికల్చర్ బడ్జెట్‌ను ఈ సభలో చదువుతారు. ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లానును ఆ సభలో చేస్తారు, ఈ సభలో చేస్తారు. బడ్జెట్‌ను ఆ సభలో చేస్తారు, ఈ సభలో చేస్తారు. స్టాండింగ్ కమిటీ నివేదికలను ఆ సభలో, ఈ సభలో ఎందుకు సమర్పించడం లేదు? శాసనసభను, శాసనపరిషత్తును ఒకేసారి ఎందుకు ప్రారంభించడం లేదు? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరం. "పార్లమెంటులో ఏ విధంగా జరుగుతున్నాయో, ఆ స్థాయిలోనే రాష్ట్రంలో కూడా స్టాండింగ్ కమిటీలను ప్రవేశపెడుతున్నామని" అసెంబ్లీలో చాలా గొప్పగా చెప్పుకున్నాము. వీటి కోసం లోక్‌సభ మాజీ స్పీకర్ శ్రీ శివరాజ్ పాటిల్‌గారిని, లోక్‌సభ సెక్రటరీ జనరల్‌ను మన రాష్ట్రానికి తీసుకువచ్చాము. ఏ విధంగా అయితే లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు జరుగుతున్నాయో అదే విధంగా మన రాష్ట్రంలోని శాసనసభ, శాసనపరిషత్తులు కూడా నడవవలసిన అవసరముంది. మనం అన్ని రూల్స్‌ను ఫాలో అవుతున్నాము. శాసనసభతో పాటు శాసనపరిషత్తును కూడా ఎందుకు ప్రారంభించలేదనే ప్రశ్నకు ప్రభుత్వం సరైన సమాధానం చెప్పాలి. ఎందుకు ఆ పక్షపాతం? ఇప్పటికే కౌన్సిల్ అంటే అగౌరవమున్నది. ఎం.ఎల్.సి.లు అంటే ఏమిటనే పరిస్థితి ఇప్పటికి కూడా ఉన్నది. ఈ అవమానం ప్రస్తుతం తారాస్థాయికి చేరుకుంది. శాసనపరిషత్తును ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందనే విషయంపై సమాధానం చెప్పాలి. ఈ సభను అగౌరవపర్చడం వల్ల సభ్యులంతా బాధపడతారనే విషయం గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ఈ సభా నాయకులు గతంలో రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. నేను గతంలో లోక్‌సభ సభ్యునిగా పనిచేశాను. అవసరమైతే ఒక రోజు రాజ్యసభ ఎక్కువగా నడుస్తుంది. అదే విధంగా ఇక్కడ కూడా సభ నడవవలసిన అవసరముంది. ఈ సభలోని నలుగురు సభ్యులకు స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ పదవులను ఇచ్చిన తరువాత కూడా మనం ఈ సభను నడపలేకపోయాము, నేడు ఆ నివేదికలను ఈ సభలో వారు సమర్పించలేకపోయారు. వారిని ఎందుకు అగౌరవపరిచారు? అదే విధంగా ఈ సభలోని సభ్యులందరినీ నేడు అగౌరవపరిచినట్లు అయింది. శాసనసభ సమావేశాలు గత వారంలో ఐదు రోజులు జరిగాయి. శాసనసభ సమావేశాలు ఎన్ని రోజులు జరుగుతున్నాయో అదే విధంగా ఈ సభ సమావేశాలు కూడా జరగవలసిన అవసరముంది. దానికోసం తగు చర్యలు తీసుకోవాలని, జరిగిన తప్పిదానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని నేను డిమాండు చేస్తున్నాను.

డా. కె.నాగేశ్వర్ : అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్.

MR. CHAIRMAN: I am not allowing anybody.

Dr. K.NAGESHWAR (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) : Chairman Sir, joint Committees means, it is the joint property of both the august Houses. ఈ హౌస్ ప్రాపర్టీని ఈ హౌజ్ ప్రాపర్టీ కాకుండా ఏ విధంగా చేస్తారు? రూల్స్‌ను మీరు క్లారిఫై చేయండి? It is a Joint Committee Sir.

10.10 a.m

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఛైర్మన్‌గా ఈ హౌజ్‌లోనే కాదు గతంలో కూడా డెప్యూటీ ఛైర్మన్‌గా మీకు ఎంతో అనుభవం ఉంది. మీకు తెలియకుండానే ఈ పరిణామాలన్ని జరిగాయా? లేదా తెలిసి కూడా చెప్పకుండా ఊరుకున్నారా? మన సభ కూడా శాసన సభతోపాటు జరగాలి కదా! ఆ సభ జరగని సభ, ఈ సభ జరుగుతున్న సభ. జరగని సభకు ప్రాధాన్యతనిచ్చి, జరుగుతున్న సభకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదు. మీకు చెప్పి చేశారా, చెప్పకుండా చేశారా, శాసన సభాపతి గారు చేశారా, ప్రభుత్వం చేసిందా, ఇంకా ఎవరైనా చేశారా, ఎలా చేశారు? శాసన సభతో పాటు మొదలవకుండా కనీసం ఒకటి, రెండు రోజుల తర్వాతనైనా కాకుండా ఐదు రోజుల తరువాత ఎందుకు జరగాలి? ఈ సభను కేవలం అయిదు రోజులకు ఎందుకు కుదించాలి? పెద్దల సభలో పెద్దలు మాట్లాడేదానికి విలువ లేదా? ప్రజల సమస్యలు శాసన సభలో చర్చించడానికి అవకాశం లేనప్పుడు, సజావుగా సాగే పెద్దల సభలో మాట్లాడేందుకు అవకాశం ఉన్నప్పుడు అక్కడ, ఇక్కడ ఎందుకు అవకాశం లేకుండా చేశారు. ఇదివరకే ఒక చిన్న భవనం అప్పజెప్పి మనల్ని చిన్న చూపు చూస్తున్నారు. ప్రెస్‌లో సరిగా వ్రాయరు, ఛానెల్‌లో సరిగా చూపించరు. మీ మాట వింటూ, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మీ మాట అతిక్రమించకుండా బుద్ధిగా కూర్చుంటున్నాము. ఇంత క్రమశిక్ష ణగా శాసన మండలి సభ్యులు ఉంటున్నప్పుడు, ప్రొటోకాల్ ప్రకారం శాసన సభ సభ్యుల కన్నా శాసన మండలి సభ్యులకే గౌరవం ఉన్నప్పుడు ఎందుకు ఇలా జరిగిందనేది మీరు చెప్పాల్సిన అవసరం ఉంది. మొట్టమొదటి సారి స్థాయి సంఘాలు గొప్పగా ఏర్పాటు చేశామన్నారు, సంతోషం. కాని తీర్మానం ప్రవేశ పెట్టడం గాని, ప్రొడ్యూస్ చేయడం గాని ఇక్కడకు రాకుండా అక్కడ ఎందుకు చేశారనేది గౌరవ సభ్యులు ప్రశ్నించారు. వీటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీ మీద, ప్రభుత్వం మీద కూడా ఉంది. కాబట్టి సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః అధ్యక్షా, ఇక్కడ నుండి కొంత మంది సభ్యులు స్థాయి సంఘాలకు ఛైర్మన్‌లుగా ఉన్నారు. వారి నుండి లిఖిత పూర్వకంగా అనుమతి తీసుకున్నాకనే శాసన సభలో కమిటీ నివేదికలని ప్రవేశ పెట్టారా? ఇక్కడి సభ్యుల లిఖిత పూర్వక అనుమతి

లేకుండా శాసన సభలో ప్రవేశ పెట్టడం నిబంధనల ఉల్లంఘన కాదా! కమిటీ ఛైర్మన్ అనుమతి లేకుండా కమిటీ సభ్యులు ఏ సభలోనైనా నివేదిక ప్రవేశపెట్టవచ్చా? జాయింట్ కమిటీ గాని లేదా ఏ నివేదిక అయినా it is the property of the House. శాసన పరిషత్తు సభ్యులుగా ఆ కమిటీలో ఉన్నాము. అది మా ప్రాపర్టీ, సభ ప్రాపర్టీ. నా సభ ప్రాపర్టీనీ ప్రభుత్వం ఎలా హరిస్తుంది. ఇది ఎక్జిక్యూటీవ్ లెజిస్లేచర్ యొక్క అధికారాల్ని ఎన్‌క్రోచ్ చేయడం కాదా! మమ్మల్ని మీరు నియమించినప్పుడు, మిమ్మల్ని అవమానించినట్టు కాదా! మిమ్మల్ని అవమానిస్తే కూడా మమ్మల్ని సహించమంటారా?

శ్రీ సి. రామచంద్రయ్య (అసెంబ్లీ) ః ఈ విషయంలో మనము ఎక్కువగా పోతున్నామేమో అని అనిపిస్తుంది. It is an exclusive prerogative and privilege of the Government to fix the dates of the House whenever it commences.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (అసెంబ్లీ) ః అధ్యక్షా, మేము అందరం మాట్లాడిన తరవాత, Leader of the House మాట్లాడితే బాగుంటుంది. గౌరవ ఛైర్మన్ గారు మరియు సభా నాయకులు రూల్స్ మీద perfection ఉన్నటువంటి వారు. వారి హయాంలోనే ఇలా రూల్స్ డీవియేట్ జరుగుతుంటే, మేము ఎలా భరించగలము?

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్.....

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (అసెంబ్లీ) ః ఈరోజు మేము ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారి సభలోకి రాగానే నియమ నిబంధనలకి కట్టుబడి ఉండాలనే మాట ఛైర్మన్‌గారు తెలిపారు. కాబట్టి ఆ నియమ నిబంధనలకి కట్టుబడి ఉండే సభ్యుడిని కాబట్టి, మా అభిప్రాయాల్ని క్రోఢీకరించి సభా నాయకులకు తెలియజేస్తే, సభా నాయకులు సరిగా వివరణ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఏకపక్షంగా సభా నాయకుడు ఎలా మాట్లాడుతారు? సభా నాయకుడి పైన ప్రభుత్వానికి సరైన సూచనలు చేయాల్సిన బాధ్యత ఉంటుంది. కాబట్టి, ప్రభుత్వానికి సరైన విధంగా సూచించి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య ః ఛైర్మన్ గారు అనుమతిస్తేనే నేను మాట్లాడుతున్నాను........

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (అసెంబ్లీ ) ః అధ్యక్షా, పార్లమెంటు పద్ధతిలో నివేదికను ప్రెజెంట్ చేయాలని ముందు అనుకున్నాము. కాని ఆ డీవియేషన్ ఎక్కడ జరిగింది? ఎందుకు జరిగింది? మన రూల్స్‌ని మనమే అతిక్రమించినట్లైతే ఈ కమిటీలకు, హౌజుకు విలువ లేదు. కాబట్టి ఈ తప్పిదాలు భవిష్యత్తులో జరగకుండా చూడాలి. ఇప్పుడు జరిగిన దానికి బాధ్యులు ఎవరనేది కూడా తెలపాలి.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, నేను వివరణ ఇచ్చిన తరవాత గౌరవ సభ్యులకు ఏవైనా అనుమానాలుంటే వారు రెయిజ్ చేయవచ్చు. Bicameral పార్లమెంటు గాని శాసన సభ గాని ఉంటే ఈ కమిటీలను కొన్ని అప్పర్ హౌజ్‌కి, కొన్ని లోయర్ హౌజ్‌కి అలాట్ చేయడం జరుగుతోంది. కాని సభ్యులు రెండు సభల నుండి వివిధ పార్టీల నుండి ఉంటారు. ఇక్కడ జరిగిన విషయం ఏమిటంటే శాసన సభ 10వ తేదీన ప్రారంభించబడింది. శాసన మండలి 17వ తేదీన ప్రారంభించబడింది. Though it is an exclusive property of the House, for which the Chairmen are nominated, it does not mean that the Reports cannot be laid in the other House. దయచేసి ఇది క్లారిఫై చేయాలి. కాబట్టి, ఒక సంఘటన నాకు బాగా గుర్తు ఉంది. బిజినెస్ అడ్వైజరీ కమిటీలో కూడా చెప్పడం జరిగింది. రాజ్యసభ కమిటీకి చెందిన ఛైర్మన్ రిపోర్ట్ ప్రజెంట్ చేయాలి. అదే రోజున ఆ కమిటీలో ఉన్నటువంటి సభ్యుడు లోక్‌సభలో laid చేశారు. రాజ్యసభ క్వశ్చన్ అవర్ జరగకుండానే అడ్జర్న్ అయింది. But, the Members were allowed to lay the Reports on the Table of the Lok Sabha.

డా.కె. నాగేశ్వర్ : అధ్యక్షా, సభా నాయకులు ఇంకా రెచ్చగొడుతున్నట్టు మాట్లాడుతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య : అయ్యా, మీరు ఇంటలెక్చ్యువల్స్ పూర్తిగా తెలుసుకొని మాట్లాడండి. Whatever you say, it is not a command here. అధ్యక్షా, పార్లమెంటరీ ప్రోసీజర్స్ నన్ను తెలియజేయనివ్వండి. నేను ఏదైనా తప్పు చెబితే మళ్లీ వారిని ప్రశ్నించమనండి. పూర్తిగా వినకుండానే మాట్లాడుతుంటే ఎలా?

( సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డి అజెండా కాపీని అధ్యక్ష స్థానం వైపు చూపిస్తూ, అజెండాలో కూడా వచ్చిందని చెబుతూ, అజెండా కాపీని అధ్యక్షులకు అందజేయడం జరిగింది. )

ఛైర్మన్ : రామచంద్రయ్య గారు, వారు చెప్పేది ఏమంటే ..

SRI C. RAMACHANDRAIAH: Actually, they have not presented and they were laid on the Table of the august House.

SRI M.V.S. SARMA: Then why you have given to the Press? Laid on the Table కి, presented to the House కి తేడా ఏమిటి చెప్పమనండి?

SRI C. RAMA CHANDRAIAH: It was not presented, it was laid on the Table.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, సభను తప్పుదోవ పట్టించడం కరెక్ట్ కాదు.

శ్రీ సి. రామచంద్రయ్య ః తప్పుదోవ కాదండి. మీరెందుకు అలా అనుకుంటున్నారు? I will send a copy of the BAC transacted business in the Legislative Assembly.

శ్రీ అరికెల నర్సారెడ్డి ః నిబంధనల మీద మాకు అంత పట్టు లేకపోవచ్చు కాని, అదేమిటనేది చూద్దాం.

( అంతరాయం )

ఉ 10.20

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య ః అజెండాలో అలా వచ్చింది కానీ, ప్రజెంట్ చేసింది మాత్రం అలాకాదు.

(ప్రతిపక్షసభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీమతి పి.శమంతకమణి, సర్వశ్రీ ఎం.వి.ఎస్.శర్మ, డాక్టర్ కె.నాగేశ్వర్, డాక్టర్ ఎం.గేయానంద్, అరికెల నర్సారెడ్డి, బలసాని లక్ష్మీనారాయణ, గంగాధర్‌గౌడ్ ఉల్లోళ్ళ, కపిలవాయి దిలీప్ కుమార్, కె.స్వామిగౌడ్, కె.ఎస్.లక్ష్మణరావు, పి.జె.చంద్రశేఖర్‌రావు, పాటూరి సుధాకర్ రెడ్డి తదితరులు తమ తమ స్థానాలలో నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ కె.స్వామిగౌడ్ (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ఃఅధ్యక్షా, తప్పులు జరిగినపుడు సరిదిద్దుకోవడానికి ప్రయత్నంచేయాలిగానీ సమర్థిస్తూ పోతే ఇంకా వంద తప్పులు చేయాల్సి వస్తుంది. మొదటిసారి స్థాయీ సంఘాలు పెట్టారు కనుక పొరపాటు జరగడానికి అవకాశముంటుంది కాబట్టి సరిదిద్దుకుని సభను తప్పుదారి పట్టించకుండా వీలైనంతమటుకు ప్రభుత్వంలో బాధ్యులు, మంత్రులు దానిని సరిచేకుంటే బాగుంటుందనేది మా అభ్యర్థన.

శ్రీ సి.రామచంద్రయ్య ః తప్పే జరగకుంటే తప్పు, తప్పు అంటే ఎలా?

( శ్రీమతి నన్నపనేని రాజకుమారి, పి.శమంతకమణి, సర్వశ్రీ ఎం.వి.ఎస్.శర్మ, డాక్టర్ కె.నాగేశ్వర్, డాక్టర్ ఎం.గేయానంద్, అరికెల నర్సారెడ్డి, బలసాని లక్ష్మీనారాయణ, గంగాధర్‌గౌడ్ ఉల్లోళ్ళ, కపిలవాయి దిలీప్ కుమార్, కె.స్వామిగౌడ్, కె.ఎస్.లక్ష్మణరావు, పి.జె.చంద్రశేఖర్‌రావు, పాటూరి సుధాకర్ రెడ్డి రెడ్డి తదితరులు వెల్‌వద్దకు వచ్చి నిలబడి రూలింగ్ ఇవ్వమని కోరసాగారు)

శ్రీ అరికెల నర్సారెడ్డి ః తప్పు జరిగితే తప్పని చెప్పండి, అంతేకానీ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని చెప్పండి. అజెండాలో ఏమి వ్రాసి ఉందో చూడండి. లీడర్ ఆఫ్ ది హౌజ్ ఆ విధంగా మాట్లాడడం ఎంతవరకు కరెక్టు? అధ్యక్షా, మీరు రూలింగ్ ఇవ్వండి.

(అభ్యంతరం)

డాక్టర్ కె.నాగేశ్వర్ ః లేకపోతే మమ్మల్ని మూకుమ్మడిగా రాజీనామా చేయమంటారా?

(అభ్యంతరం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః కౌన్సిల్ మెంబర్‌గా ఉండికూడా మంత్రిగారు దీని గురించి మాట్లాడక పోవడం క్షమించరాని నేరం.

MR. CHAIRMAN: Please take your seats.

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి ః మీరు రూలింగ్ ఇచ్చేదాకా మేము పోము సార్.

(అంతరాయం)

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లీ ) ః అజెండాలో వచ్చిన తరువాత చదవలేదంటున్నారు, మూవ్ చేయలేదంటున్నారు. అజెండాలో క్లియర్‌గా వచ్చిన తరువాత మూవ్ చేసేదేంటి?

(ప్రతిపక్ష సభ్యులందరూ వెల్ వద్దనే నిలబడి రూలింగ్ ఇవ్వమని కోరసాగారు)

MR. CHAIRMAN: House is adjourned for 20 minutes.

(The House, then adjourned at 10.24 a.m for 20 minutes)

***

ఉ. 11.10

(స్వల్ప విరామానంతరం సభ గం.11.12 ని.లకు ప్రారంభమైంది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

(ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి వాయిదా తీర్మానంపై చర్చించాలని కోరసాగారు.)

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ : అధ్యక్షా, మా వాయిదా తీర్మానంపై చర్చకు సమాధానం ఇంతవరకూ రాలేదు...

ఛైర్మన్ : శ్రీ సి. రామచంద్రయ్యగారు మాట్లాడతారు.

శ్రీ సి. రామచంద్రయ్య : మనకున్న నిబంధనల ప్రకారం ఈ సభకు సంబంధించినటువంటి నివేదికలు అంటే, ఈ సభ నుంచి ఎవరైతే ఛైర్మన్లుగా ఉన్నారో, వాటికి సంబంధించిన నివేదికలు సభ జరిగే మొదటి రోజున ఇక్కడ ప్రెజెంట్ చేయాలి. దానిని మనం గౌరవించాలి. I don't call it as an error or a mistake. రెండు వేరు వేరు తేదీలలో సభను నిర్వహించడం వలన జరిగినటువంటి కన్‌ఫ్యూజన్ ఇది. అయితే, అక్కడ ఎనిమిదిరోజుల ఫంక్షనింగ్ టైమ్ ఫ్రేం ఇచ్చారు కాబట్టి, వాళ్లు వాళ్ళ విజ్‌డమ్‌లో ఏం ఆలోచించారంటే, ఇవన్నీ డిస్కషన్‌కు తీసుకురావాలి కాబట్టి, ఇక్కడ హౌజ్‌కు సంబంధించిన నివేదికలను ప్రెజెంట్ చేసుకుందామని అనుకున్నారు, ఇది మాకు తెలిసినటువంటి విషయం. భవిష్యత్తులో ఇటువంటివి రానివ్వకుండా చేయాలంటే, మీరు ప్రభుత్వానికి ఒక అడ్వైజ్‌ను చేసినట్లయితే, దాని ప్రకారం ప్రభుత్వం ఫాలో అవుతుంది. ఇక్కడ హౌజ్‌లో ప్రెజెంట్ చేయకముందే, అక్కడ హౌస్‌లో నివేదికలు ప్రెజెంట్ చేసి, డిస్కస్ చేయవచ్చా, లేదా? అక్కడ రిపోర్టులను లెయిడ్ చేయవచ్చా, లేదా? ఏ అనివార్య కారణాల వల్ల ఇక్కడ ప్రెజెంట్ చేయలేకపోతే, అక్కడ లెయిడ్ చేయకూడదా? వీటన్నింటికి సంబంధించి మీరు ఒక క్లారిఫికేషన్ ఇస్తూ, ప్రభుత్వానికి అడ్వైజ్ చేస్తే, ఆ సలహా, సూచన మేము అనుసరిస్తాము. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాము.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : ప్రభుత్వం శాసనమండలిలో నలుగురు ఛైర్మన్లుగా ఉన్నటువంటి కమిటీలకు సంబంధించిన నివేదికలను మొదట ఇక్కడ ప్లేస్ చేయవలసినటువంటి హక్కు ఈ సభకు ఉంది. ఆ హక్కును ప్రభుత్వం కాపాడలేకపోయిందని వారు అంగీకరిస్తున్నారా, లేదా? భవిష్యత్తు ఏమిటి, ఇది తప్పా, ఒప్పా అని మేము అడగడం లేదు. కానీ, శాసన మండలి యొక్క హక్కులకు సంబంధించి రాజీలేదు. మా హక్కు ఇక్కడ ఉల్లంఘించబడిందనే అంశాన్ని వారు గుర్తించారా, లేదా? ముందు ఆ విషయాన్ని చెప్పమనండి. గుర్తిస్తే ఏం చేస్తారు?

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, శర్మగారు చెప్పినదానికి కౌన్సిల్ హక్కును ఎవరూ it is not the intention of the Government either to deny or defeat the opportunity ప్రభుత్వానికి పూర్తి

గౌరవం ఉంది. అందువల్ల first day of the House, the reports will be presented ఇక్కడ మొదటి రోజు కాబట్టి, ఈ రోజు రిపోర్టులను ప్రెజెంట్ చేస్తున్నాం. ఇప్పుడు ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, ఇక్కడ ప్రెజెంట్ చేయకముందే ఆ సభలో ప్రెజెంట్ చేసి, డిస్కస్ చేయవలసిన హక్కు ఉందా, లేదా అన్న విషయం పైన ఆలోచించాలి. Always discussions proceed on presentation or laying of papers. దీనిని మీరందరూ కలెక్టివ్‌గా కూర్చుని, డిస్కస్ చేసి నిర్ణయం తీసుకుంటే, దానిని ప్రభుత్వం అమలుచేస్తుంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః ఈ పెద్దల సభ మీద చాలా గౌరవం ఉందనే విషయాన్ని గత ఆరు సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. ఆరు సంవత్సరాలుగా సభాహక్కులను, విలువలను, గౌరవాన్ని ఉల్లంఘిస్తున్న సందర్భాలు కూడా చూస్తున్నాం. It is much more serious. ఈ సంఘటనను మాత్రం చాలా సీరియస్‌గా మనం పెట్టుకున్నటువంటి డిపార్టుమెంట్లకు సంబంధించిన స్టాండింగ్ కమిటీలలో నలుగురిని ఇక్కడ ఛైర్మన్లుగా ఇచ్చి, ఈ నలుగురూ ఈ సభలో నివేదికలను ప్రెజెంట్ చేయడమనేటటువంటిది జరిగిన తరువాత, because it is the property of this House. ఈ సభ యొక్క ప్రాపర్టీని ఇక్కడ ప్రెజెంట్ చేయడం కాకుండా, వేరేచోట ప్రెజెంట్ చేయడానికి అనుమతివ్వడం ఈ సభ యొక్క గౌరవాన్ని, హక్కులను ఉల్లంఘించినట్లు అవుతుందా, కాదా అనే విషయాన్ని చెప్పమనండి. నా పాయింట్ అది. ఆ హక్కులను ఉల్లంఘించినట్లు కాదు అంటే, ఇంక మేము ఏమీ మాట్లాడం. ఇంక మాకు ఏ హక్కులు లేవని, ఉంటే, ఉంటాం, పోతే పోతాం, ఈ సభ దండగ అనే నిర్ణయానికి రావలసిన పరిస్థితి వస్తుంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (అసెంబ్లీ )ః అధ్యక్షా, బిజినెస్ అడ్వైజరీ కమిటీలో ఈ అంశాలపై చాలా డీటైల్డ్‌గా చర్చించిన మీదట ఇటువంటి అంశాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండడానికి లీడర్ ఆఫ్ ది హౌజ్ వివరించాలి. దానికి భిన్నంగా కూడా ఇక్కడ లీడర్ ఆఫ్ ది హౌజ్ ఇక్కడ లెయిడ్ అని, ప్రెజెంట్ అని, ముందని, వెనకని వివిధ రకాలుగా ఈ మాటర్‌ని అంతా గోల్ చేయడమనేది విచారకరం. కమిటీలలో మండలి సభ్యులు, శాసన సభ సభ్యులు ఇద్దరూ ఉండగా, మన కౌన్సిల్‌లో ఉన్న సభ్యులు ఛైర్మన్లు అయినా, లేకపోతే, శాసన సభలో సభ్యులు ఛైర్మన్లు అయినప్పటికీ, ఇరు సభలలోని సభ్యులు ఛైర్మన్లుగా ఉన్నప్పటికీ, ఏ కమిటీ అయినా సరే, not only the four Committees headed by the Members from the Council. అక్కడ ఉన్న మిగతా ఎనిమిది మంది ఛైర్మన్లు ఇచ్చిన నివేదికలకు సంబంధించి కూడా మన కౌన్సిల్ సభ్యులు ఉన్నారు కాబట్టి, అది కూడా ఉభయ సభలకు సంబంధించిన ప్రాపర్టీ అవుతుందనే విషయాన్ని ప్రభుత్వం గౌరవించి, గుర్తించాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అంతేగాకుండా, పొరపాటు జరిగినప్పుడు ఆ పొరపాటును సరిదిద్దడానికి తీసుకునేటటువంటి చర్యలు ఏమిటనేది కూడా ప్రభుత్వం వైపు నుంచి సమాధానం రావాలి కానీ, మీరు సూచించండి, మీరు

సూచించండని చెప్పడమనేది ఏమీ ఉండదు. ఇది సభను ప్రక్కదారి మళ్ళించడం, లేకపోతే, సమస్య నుంచి ప్రక్కకు జరిగిపోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, మీ ద్వారా లీడర్ ఆఫ్ ది హౌజ్‌ను నేను డిమాండ్ చేసేదేమిటంటే, to restore the prestige of this House హౌజ్ యొక్క మర్యాదను, గౌరవాన్ని పునరుద్ధరించే క్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టదలచుకున్నటువంటి వెంటనే తీసుకోవలసినటువంటి తక్షణ చర్యల గురించి చెప్పవలసిందిగా తమ ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

11.20.a.m

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, ఈ స్టాండింగ్ కమిటీల నివేదికలను ముందు శాసనసభలో పెట్టే అవకాశం ఉందా లేదా అని మంత్రిగారు పదే పదే అడుగుతున్నారు గానీ జరిగినటువంటి పొరపాటు ఇదీ అని వారు చెప్పదలుచుకోలేదని నేను అనుకుంటున్నాను. అసెంబ్లీకి సంబంధించి ఒక ఎజెండా ఇచ్చారు, మాదగ్గర ఎవిడెన్స్ వుంది. దాంట్లో స్పష్టంగా I beg to present the Report of the Departmentally Related Standing Committees… దీని అర్థమేమిటో ఒకసారి క్లారిఫై చేస్తే బాగుంటుంది. అధ్యక్షా, ఇది ఎజెండా(తన చేతిలో వున్న పత్రాలను చూపిస్తూ). అసెంబ్లీలో ఏమి జరిగిందో దానికి సంబంధించి మంత్రి గారి దగ్గర మినిట్స్ వున్నాయి. ఆ మినిట్స్ ఆధారంగా మంత్రిగారు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆల్‌రెడీ వీళ్లు ఒక తప్పు చేశారు. ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఇంకొక తప్పు చేశారు. Standing Committee on Infrastructure-IIకి నేను ఛైర్మన్‌గా ఉన్నాను. అయితే ఎమ్మెల్యే లింగారెడ్డిగారు ఈ కమిటీ రిపోర్టును అసెంబ్లీలో హౌస్‌కు ప్రజెంట్ చేసినట్లుగా వాళ్లు మినిట్స్‌లో రాసుకున్నారు. అసలు అసెంబ్లీ జరగనే జరగ లేదు, మనమంతా లైవ్ చూస్తున్నాం. సభ జరగలేదు, లింగారెడ్డి అనే ఎమ్మెల్యే రిపోర్టును చదవనే లేదు . కానీ లింగారెడ్డి అనే ఎమ్మెల్యే చదివారని చెబుతూ ఇంకొక తప్పు చేశారు. అసెంబ్లీలో ఏమి జరిగిందో అడిగే హక్కు నాకు లేకపోవచ్చు. నేను ఏమంటున్నానంటే – అసలు జరిగినటువంటి పొరపాటును జరిగిందని ఒప్పుకునే ప్రయత్నం చేస్తే మనం దానిపై ఆలోచిస్తామే తప్ప, మేము అడగడమే తప్పు అనే భావనను వారు పదే పదే తీసుకొస్తున్నారు, ఇది కరెక్టు కాదు, సభను అగౌరపరచినట్లే . ఆల్‌రెడీ అగౌరపరిచారు. ఇప్పుడు కూడా సభను అగౌరపరిచే ప్రయత్నం చేస్తున్నారు. ఇంత రికార్డెడ్‌గా ఎవిడెన్స్ ఉండగా వారు సభను అగౌరపరిచే ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, వారు (శ్రీ సి.రామచంద్రయ్య) ఇక్కడ Leader of the House. ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఇక్కడ వారు సభానాయకులుగా వుండి ఈసభా గౌరవాన్ని కాపాడకపోతే ఎలా? ఈ సభా గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపైనా ఉంది. కాబట్టి తప్పుడు సమాచారం ఇచ్చి, చేసిన తప్పును కప్పిపుచ్చుకోవాలనే ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను. దీనికి సమాధానం చెప్పండి అధ్యక్షా ! నాకు ఏవిధంగా అడిగే హక్కు వుందో, వారికి కూడా అదే విధంగా చెప్పే హక్కుంది. కానీ ఛైర్మన్‌గా న్యాయం చెప్పే వారిగా మీరున్నారు. అసలు దీనంతటికీ కారణం ఎవరు? ఈ సభకు ఛైర్మన్‌గా మీరు సమాధానం చెబుతారా? లేక ప్రభుత్వం సమాధానం చెబుతుందా? అసెంబ్లీ స్పీకర్ సమాధానం

చెబుతారా? లేక అసెంబ్లీ ఎంప్లాయిస్ సమాధానం చెబుతారా? అసలు జరిగినటువంటి పొరపాటు ఏమిటి? ఎందుకు జరిగింది? తెలియక జరిగిందా, తెలిసి జరిగిందా? దీన్ని ఒప్పుకుంటే మనం ఆలోచించే అవసరం ఉంటుంది తప్ప దాన్ని ఒప్పుకోకుండా ఇంకా మేము చేసింది ఒప్పు అని చెప్పడానికి ప్రయత్నం చేయడం రెండోసారి సభను అవమానపరిచినట్లవుతుంది. దీనికి సమాధానం చెప్పమని కోరుతున్నాను.

(ఈ దశలో సభ్యులు డాక్టర్ కె. నాగేశ్వర్ మాట్లాడడానికి ప్రయత్నం చేశారు.)

MR. CHAIRMAN: Dr. K. Nageshwar Garu you are a learned member. Please take your seat.

SRI SYED AMINUL HASAN JAFRI ( Hyderabad Local Authorities) : Chairman Sir, I would like to raise a fundamental question which needs to be answered. Departmentally Related Standing Committees have been constituted, Rules of Procedure and Conduct of Business of the august House have been amended….

MR. CHAIRMAN: There is no dispute on this issue.

SRI SYED AMINUL HASAN JAFRI: Chairman Sir, we have not been circulated the amended Rules of Procedure and Conduct of Business of the august House as to how the Departmentally Related Standing Committees have to function and as to how the report has to be presented….

మిస్టర్ ఛైర్మన్ః నేను చెబుతున్నాను కదా, మనం ఇంత దూరం చర్చించే అవసరం లేదు. With folded hands, I request all the Members to bear with me this time only. ఇది పెద్దల సభ అని మనమంతా అనుకున్నాం కదా, ఆ మాట మీద నిలబడుదాం .

( ఈ పెద్దల సభకు అవమానం జరుగుతోందన్నదే మా ఆవేదనంతా సార్ .. అని టిడిపి సభ్యులు అన్నారు. )

డాక్టర్ కె. నాగేశ్వర్ః సార్, ఈ స్టాండింగ్ కమిటీలు రావడానికి హిస్టరీ వుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఆ విషయం తెలియాలి. మన శాసనపరిషత్ ఛైర్మన్ అయిన మీరు తీసుకున్న చొరవ వల్ల, మీ నాయకత్వంలో ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీలో కేవలం శాసన పరిషత్ సభ్యులే ఆయా రాష్ట్రాలలో పర్యటించారు. ఆ కమిటీ నివేదిక ఆధారంగానే ఈ స్టాండింగ్ కమిటీలు వచ్చాయి. తర్వాత ప్రభుత్వం తన నివేదికిచ్చింది. హిస్టరీని ఎవరు కాదంటున్నారు? జరిగినటువంటి ఈ విషయానికి సంబంధించిన మొత్తం ప్రాసెస్ మీకు తెలుసా? అదైనా చెప్పండి సార్. కనీసం మిమ్ములనైనా అడిగారా? మిమ్ములను అవమానిస్తే మాకు ఇంకా ఎక్కువ బాధ కలుగుతుంది సార్. మమ్ములను అవమానించవు

నండి, మాకేమీ అభ్యంతరం లేదు. ఈ స్టాండింగ్ కమిటీలు రావడానికి కారణమైన మిమ్ములనే undermine చేస్తే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ః ఈరోజు ఎజెండా నాది. ఇక్కడితో వదలేయండి. ఇది పెద్దల సభ అని అంటుంటాం కదా, దాన్ని బయటకు పోతే నిలబెట్టుకోవాలి కదా. Message has gone. మీ అభిప్రాయాలు బయటకు వెళ్లాయి, రికార్డుల్లోకి వెళ్లాయి. ఇక వదలేయండి. నన్ను వదలేయండి, వాళ్లందరినీ వదలేయండి. ఎందుకంటే ఉభయ సభలు మనవి. స్పీకర్, డెప్యూటీ స్పీకర్ అంటే గౌరవం, ముఖ్యమంత్రి గారంటే గౌరవం, గవర్నమెంటంటే గౌరవం, అంత వరకు పెట్టుకుందాం . జరిగింది అందరికీ తెలిసిపోయింది. ఏదైనా పొరపాటు జరిగి ఉంటే క్షమించమని అందరికీ చేతులెత్తి మొక్కుతున్నాను.

(ఈ సందర్భంగా తెలుగుదేశం, టిఆర్‌యస్, యంఐయం మరియు టీచర్ ఎమ్మెల్సీ లందరూ ... మీరెందుకు క్షమించమని కోరుతున్నారు సార్, తప్పు చేసింది ప్రభుత్వం, ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు.)

శ్రీ సి. రామచంద్రయ్యః సార్, మీరు అపాలజీ అడగడం మాకందరికీ బాధాకరం . మేము గవర్నమెంటు తరపున అప్పీల్ చేస్తాం . ఇటువంటివి భవిష్యత్తులో జరగకుండా మీరు నిర్ణయం తీసుకోండి.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ ః (వరంగల్, ఖమ్మం, నల్గొండ ) సార్, ఏ టోన్‌లోనైతే మీరు అప్పీల్ చేశారో అదే టోన్‌లో మంత్రిగారు చెప్పి ఉంటే బాగుండేది.

## 2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు.

MR. CHAIRMAN: All the Questions are deemed to have been answered.

### RAJIV SWAGRUHA SCHEME

L.C.Q. No. 6971 (71)

Sri M. Ranga Reddy,
Sri D. Rajeshwar Rao, MLCs.

Will the Minister for Housing be pleased to state :

a) Whether it is a fact that hundreds of houses have been constructed by the Housing Department under Rajiv Swagrugha at less price, at Nalgole, Ranga Reddy District;

b) Is it a fact that due to most inferior quality of construction the occupancy rate has drastically decreased;

c) Whether it is also a fact that the houses constructed under Rajiv Swagrugha are getting spoiled due to non-occupancy; and

d) If so, the action taken by the Government in this regard?

**HON'BLE MINISTER FOR HOUSING: (SRI N. UTTAM KUMAR REDDY)**

a) Yes, Sir.

b) No, Sir.

c) No, Sir

d) Does not arise.

## TELUGU AS OFFICIAL LANGUAGE

L.C.Q. No. 6998 (72)

Sri Bodakunti Venkateswarlu
Smt. Nannapaneni Rajakumari,
MLCs.

Will the Deputy Chief Minister be pleased to state:

a) Steps taken by the Government to develop Telugu Language and Literature in and outside the State;

b) Particulars of Telugu Peetams established by Telugu University and their activities; and

c) Steps taken to develop Telugu as Official Language in administration?

**HON'BLE DEPUTY CHIEF MINISTER: (SRI C. DAMODAR RAJA NARASIMHA)**

a) In order to address the issue, Government in the year 2007 constituted a Joint House Committee with Dr. A. Chakrapani as Chairman to settle the educational and cultural problems faced by Telugu Speaking people residing in other States. The said Committee submitted a report which was sent to different States to solve the problems of Telugu Speaking people.

b) The Telugu University has established the following Peetams:-

1. Madurai Kamraj University – Tirumalanayaka peetam
2. Institute of Asian Studies, Chennai – Tikkana Peetam
3. Tamil University, Tanjavore – Raghunadhanayaka Peetam
4. Bharatiyar University, Coimbatore – Kattamanchi Ramalingareddy Peetam
5. Gujarat Vidya Peetam, Ahmedabad – Gurajada Peetam
6. International School of Dravidian Linguistics, Trivendrum – Gidugu Ramamurthy Peetam

Establishment of Telugu Peetams in Foreign countries.

7. Hebrew University, Jerusalem
8. Berkeley University, California, USA

The main objective of the Peetams is to teach and carryout Research Work in Telugu.

c) Government have enacted Official Language Act, 1966 (Act No.9 of 1966) in order to propagate Telugu Language as an Official Language in Government offices in the State.

## REGULARISATION OF SERVICES OF NON-TEACHING STAFF IN YOGI VEMANA UNIVERSITY

L.C.Q. No. 6873 (73)

Sri P.J. Chandrasekhara Rao,
MLC.

Will the Deputy Chief Minister be pleased to state:

a) Whether it is a fact that orders were issued for regularisation of services of certain Non-teaching staff and payment of HRA to time scale and out-sourcing employees in Yogi Vemana University, Cuddapah; and

b) the reasons for cancellation of these orders?

**HON'BLE DEPUTY CHIEF MINISTER: (SRI C. DAMODAR RAJA NARASIMHA)**

a) Yes Sir. The then Vice Chancellor had issued orders for regularisation of certain Non-Teaching Employees and also extended benefit of HRA to Time Scale employees in the University vide proceedings dated 12.10.2012 and 01.10.2012 respectively without the approval of the Executive Council. However, the HRA was not paid to the out-sourcing employees.

b) Since the orders were issued without the approval of the Executive Council and in violation of the provisions laid down in Act 2 of 1994, the orders were kept in abeyance. The matter is under examination of the Government.

## INUNDATION OF PHCs AND HOSPITALS DUE TO NEELAM CYCLONE

L.C.Q. No. 6712 (74)

Sri M.V.S. Sarma,
Sri Balasubramanyam Vitapu,
MLCs

Will the Minister for Health & Family Welfare be pleased to state:

a) The number of Primary Health Centres and other government hospitals and dispensaries that got inundated due to the heavy rains during cyclones; and

b) The action taken by the Government in this regard?

**HON'BLE MINISTER FOR HEALTH MEDICAL AND FAMILY WELFARE (F1) DEPARTMENT (SRI D.L. RAVINDRA REDDY)**

a) No Sir.

There were no PHCs CHCs, Government Hospitals and Dispensaries that were damaged due to Neelam Cyclone.

b) Does not arise.

## BALA AROGYA RAKSHA SCHEME

L.C.Q. No. 6860 (75)

Sri Jupudi Prabhakara Rao, MLC

Will the Minister for Health and Family Welfare be pleased to state:

a) Whether it is a fact that the "Bala Arogya Raksha Scheme" meant for the health protection of students of Government Schools is not being implemented effectively; and

b) Whether it is also a fact that health tests are not being conducted regularly and health cards have not been distributed to the students, so far?

**HON'BLE MINISTER FOR HEALTH MEDICAL AND FAMILY WELFARE (F1) DEPARTMENT (SRI D.L. RAVINDRA REDDY)**

(a) & (b) No Sir.

The Bala Arogya Raksha Scheme is implemented effectively in the State. The Health tests (screening) of the students is going on and Health cards were distributed to the students.

**PROTOCOL OF TTD**

L.C.Q. No. 6969 (76)

Sri Reddivari Reddappa Reddy
Sri D. Rajeshwar Rao,
MLC's

Will the Minister for Endowments be pleased to state:

a) Whether TTD has laid down any guidelines for observance of protocol and courtesies to VIPs, if so the details thereof;

b) Whether there is any code of conduct of Archakas and the officials working inside the temple, if so, the details and

c) Whether it is a fact that certain Archakas performing religious activities violating the norms?

**HON'BLE MINISTER FOR REVENUE (ENDTS.III) DEPARTMENT**
**(SRI N. RAGHUVEERA REDDY)**

a) Yes Sir. The protocol wing officials of the State Government along with respective departments are providing protocol to the VVIPs/VIPs, State guests, Committees at Tirumala. In addition, necessary courtesies are being extended to the VVIPs/VIPs, State guests, Committees etc., by the Tirumala Tirupati Devasthanams, Tirupati.

b) Yes Sir. There is code of conduct of Archakas as per G.O.Ms. No.311, Revenue (Endts.I) Dept., Dt.09.04.1990. The said code of conduct is scrupulously being followed without deviation. The other officials (other than Archakas) are being governed by the TTD Service Rules issued in G.O.Ms. No.1060, Dt.24.10.1989.

All the Archakas in Sri TT, Tirumala and other temples of TTD are performing the religious activities as per Vaikhanasa Agama Sastra / Temple traditions without any violation of the norms.

c) No Sir.

**BELT SHOPS IN THE STATE**

L.C.Q. No. 6812 (77)

Sri Mohd. Jani,
MLC

Will the Minister for Secondary Education, Excise and Prohibition be pleased to state :

a) Whether it is a fact that many irregularities have taken place in according licenses to various persons in the State running the wine shops and Belt shops.

d) Whether it is also a fact that the staff of the Excise Department have staged a dharna in this regard and

e) If so, the action taken by the Government in this regard.

**HON'BLE MINISTER FOR SECONDARY EDUCATION, EXCISE AND PROHIBITION (SRI K. PARTHASARATHI AND SRI. M. VENKATA RAMANA RAO)**

a) No Sir.
There is no authorized shop by name belt shops. But some un-authorized sales are reported and action was taken by registering cases.

b) No Sir.

c) Does not arise.

## IMPROVEMENT OF STANDARDS OF EDUCATION IN PRIMARY SCHOOLS

L.C.Q. No. 6904 (78)

Sri K. Janardhan Reddy,
MLC

Will the Minister for Primary Education, Sarva Siksha Abhiyan be pleased to state:

a) Whether it is a fact that only single teacher is teaching all 5 different subjects in Primary Schools and due to which the standards in Primary Schools have come down; and
b) If so, the action taken to improve standards?

## HON'BLE MINISTER FOR SCHOOL EDUCATION (PE-SSA) DEPARTMENT (SRI S. SAILAJANATH)

a) No Sir.

b) Does not arise.

## FUNCTIONING OF CHECK POSTS OF TRANSPORT DEPARTMENT

L.C.Q. No. 7067 (79)

Sri Gundumala Thippe Swamy,
MLC

Will the Minister for Transport be pleased to state:

a) District wise number of check posts pertaining to transport department in the state; and

b) The number of cases registered on violation of rules under the purview of those check posts for the last five years and action taken against the persons responsible thereof; and

c) The measures to be taken by the Government to modernize the checkposts?

**HON'BLE MINISTER FOR TRANSPORT**
**(SRI BOTCHA SATYANARAYANA)**

a) There are total 17 check posts pertaining to Transport Department throughout the state. 3 check posts in each districts of chittoor, Nizamabad and Adilabad and one each in Srikakulam, East Godavari, Nellore, Ananthapur, Ranga Reddy, Medak, Khammam and Krishna. The details are placed on the Table of the House.

b) Under Motor Vehicles Act most of the offences are generally compounded. Only in certain cases like overloads in Goods Vehicles and in cases of violation of permit conditions by contract carriages, the driver/owner is prosecuted in a Court of Law. The details of the registered cases and placed on the Table of the House.

c) The measures taken by the Government to modernize the check posts are placed on the Table of the House.

## ANSWERS TO CLAUSES OF THE LCQ 7067(STARRED)

CLAUSE (A):

District wise number of check posts pertaining to Transport Department in the State are as follows:

| Sl. No | Name of the Check Posts | District |
|---|---|---|
| 1 | Purushothapuram (Integrated Check Post) | Srikakulam |
| 2 | Tetagunta, Border C.P. | East Godavari |
| 3 | B.V. Palem (Integrated Check Post) | Nellore |
| 4 | Renigunta, Border C.P | Chittoor |
| 5 | Naraharipet(Integrated Check Post) | Chittoor |
| 6 | Palamaneru ,Border C.P | Chittoor |
| 7 | Penugonda, Border C.P | Ananthapur |
| 8 | Shapur, Border C.P | Rangareddy |
| 9 | Zaheerabad ,Border C.P | Medak |
| 10 | Saloora(Integrated Check Post) | Nizamabad |
| 11 | Madnoor, Border C.P | Nizamabad |
| 12 | Kamareddy, Internal C.P. | Nizamabad |
| 13 | Adilabad(Integrated Check post) | Adilabad |
| 14 | Bhainsa ,Border C.P | Adilabad |
| 15 | Wankhidi, Border C.P | Adilabad |
| 16 | Nagaram, Border C.P | Khammam |
| 17 | Garikapadu, Internal C.P | Krishna |

CLAUSE (B):

| Sl. No. | Year | No. of Cases registered for violation of A.P.M.V Act& Rules for the last 5 years. | Tax & Penalty collected (Rs. In Lakhs) | Compounding Fee Collected (Rs. In Lakhs) |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 2008-09 | 246663 | 1884.89 | 3157.50 |
| 2 | 2009-10 | 245075 | 2130.54 | 3573.22 |
| 3 | 2010-11 | 280810 | 2804.90 | 3521.96 |
| 4 | 2011-12 | 299145 | 3287.75 | 3769.51 |
| 5 | 2012-13 | 312150 | 3913.91 | 4463.00 |

CLAUSE (C):

Out of the 17 Check posts mentioned above, 5 check posts are Integrated check posts (ICP) at the border under the administrative control of Commercial Taxes Department, wherein various departments place their officials under deputation.

Two out of the five ICPs were taken up for modernization by the Commercial Taxes Department. These two are ICP. B.V Palem in Nellore District and ICP Itchapuram in Srikakulum District. The tender process is under progress and the details about administration of these five integrated check posts may be obtained from the Commercial Taxes Department.

Out of the 12 Departmental Check Posts, eight (8) are situated at various border entry points and four check posts are on internal roads. Efforts are made to make the entire work totally computerized and online in these 12 Transport Department Check posts. Except Penugonda (Karnataka Border in Anantapur District), all these Departmental Check posts were totally computerized and are made online with the Transport Department server. All documents like check reports, temporary permits are being issued online at these check posts. Work is in process at Penugonda also to resolve the connectively problems and it would also be made online shortly.

B. SATYANARAYANA
MINISTER FOR TRANSPORT

## CONSTRUCTION OF COMMON FACILITIES CENTRE BY APIIC

L.C.Q. No. 6993 (80)

Sri Balasani Laxminarayana,
Sri Gangadhar Goud Vullolla
Sri Patnam Narender Reddy
MLCs

Will the Minister for Information Technology and Communications Department be pleased to state:

a) Whether Raheja restored its 11% share to APIIC instead of 0.614%

b) Whether Ac.2-40 Meant for Common Facilities Centre in IT Park is allotted to Raheja against the interest of surrounding 17 IT Complexes and

c) If so, whether APIIC will take back the land from Raheja and construct the Common Facilities Centre as designed earlier?

**HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS (SRI PONNALA LAKSHMAIAH)**

a) Yes Sir.

b) No Sir.

c) Does not arise.

ఉ.11.30

## 3. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు.

MR. CHAIRMAN: Now, **Item No. II** of the Agenda.

**II. PAPERS LAID**

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 15th June, 2013.

MR. CHAIRMAN: Now, **Item No. III** of the Agenda.

## 4. శాఖా సంబంధిత స్థాయిసంఘాల (2013-14) నివేదికల సమర్పణః

**III. PRESENTATION OF REPORTS OF THE DEPARTMENTALLY RELATED STANDING COMMITTEES FOR THE YEAR (2013-2014)**

**Item No. III (1):**

MR. CHAIRMAN: Mr. Kompally Yadava Reddy, present the Reports of the Departmentally Related Standing Committee on Rural Development.

శ్రీ కె. యాదవరెడ్డి (అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఈ రిపోర్టును సభలో ప్రజెంట్ చేయడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. ఏదైనా కమిటీకి ఛైర్మన్‌గా, మెంబర్స్‌గా ఉన్న వారికి ఆ కమిటీ రిపోర్టు మీద డిబేట్ చేయడానికి అవకాశం లేదు కాబట్టి మా కమిటీ రిపోర్టు ప్రజెంటేషన్ సందర్భంగా మాకు ఒక ఐదు నిముషాలు అవకాశం ఇస్తే రెండు ముఖ్య మైన అంశాలు చెప్పాలనుకుంటున్నాను, అందుకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను. నేను, మా సభ్యులందరూ పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంటు అంశంపై చాలా కూలంకషంగా, సుదీ ర్ఘంగా చర్చించి చాలా సూచనలు రిపోర్టులో పొందుపరచడం జరిగింది. సమయం తక్కువగా ఉండడం మూలంగా కొంత మంది సభ్యుల సూచనలు ఈ రిపోర్టులో పొందుపరచలేకపోయాం. తదుపరి వచ్చే కమిటీ రిపోర్టులో వారి సూచనలు పొందుపరిచే అవకాశం ఉంటుంది. మన రాష్ట్ర బడ్జెటు పార్లమెంటులో మాదిరిగా లేదు. ప్రభుత్వం తరపున ఇక్కడ demand driven కాకుండా supply driven budget present చేయడం జరుగుతోంది. ఉదాహరణకు గ్రామీణ రహదార్ల నిర్వహణ కోసం డిపార్టుమెంటు రూ.1800కోట్లు అడిగితే రూ.161కోట్లు ఇస్తున్నాం, మీరేమి చేసుకుంటారో చేయండి, మీదే బాధ్యత అని చెప్పడం జరిగింది. ఇది చాలా ఇబ్బందికరంగా ఉందనే విషయాన్ని అధికారులు మాకు చెప్పడం జరి గింది. కాబట్టి ఇక నుంచి బడ్జెటు కేటాయింపులు చేసే సమయంలో demand driven అంటే అక్కడి అవ

సరాలను బట్టి ఈ బడ్జెటు కేటాయింపులు చేస్తే బాగుంటుందనే ముఖ్యమైన సూచనను మా కమిటీ నివేదికలో చేశాం .

అధ్యక్షా, ఉపాధి హామీ అనేది చాలా గొప్ప పథకం. దీని ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలను మార్చిన విషయం గురించి నివేదికలో పొందుపరిచాము. ఇది వాస్తవం. ఈ పథకం అమలులో ఉన్న చిన్న, చిన్న అవకతవకలను బడ్జెట్‌తో నిమిత్తం లేకండా, అసలు బడ్జెట్ కేటాయింపులు లేకుండానే కొన్ని చర్యలను తీసుకున్నట్లయితే ప్రభుత్వం చక్కటి పాలనను ఇవ్వగలుగుతుంది. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడగలిగే సూచనలు నివేదికలో ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం వీటిని తప్పకుండా స్వీకరించవలసిందిగా కమిటీ అభిప్రాయంగా చెప్పడం జరిగింది. రాష్ట్ర అభివృద్ధి అనేది అందరి సమిష్టి బాధ్యత అని చెప్పడం జరిగింది. అవసరాలను బట్టి బడ్జెట్ కేటాయింపులు ఉండాలనేది ముఖ్యమైన సూచనగా చేశాము. గ్రామ పంచాయితీలు ఎప్పటి వరకైతే ప్రభుత్వ నిధులపై ఆధారపడి ఉంటాయో అప్పటివరకు వాటికి స్వేచ్ఛ ఉండదని సీనియర్ సభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావు గారు చక్కటి సూచన చేశారు. Generation of resources పంచాయితీలకు ఏ విధంగా రాగలుగుతాయనే దాని గురించి నివేదికలో పొందుపరిచాం. దానిని కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ కేటాయింపులు చేస్తే బాగుంటుంది. కమిటీ చేసిన సూచనలన్నింటి గురించి చెప్పకుండా, ఈ రిపోర్టును ప్రెజెంట్ చేస్తున్నాను.

Chairman Sir, I beg to present:

“That the Reports of the Departmentally Related Standing Committee on Rural Development on the following Demands i.e., XXXI - Panchayat Raj, XXXII - Rural Development.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Rural Development on the following Demands i.e., XXXI - Panchayat Raj, XXXII - Rural Development.” be adopted?

(PAUSE)

The Motion is carried and the Report of the Departmentally Related Standing Committee was adopted.

**Item No. III (2):**

MR. CHAIRMAN: Mr. R. Reddappa Reddy, present the Reports of the Departmentally Related Standing Committees on Forest and Environment.

MR. R. REDDAPPA REDDY: Chairman Sir, “I beg to present:

“That the Reports of the Departmentally Related Standing Committee on Forest and Environment on the following Demands i.e., XXIX - Forest, Science, Technology and Environment, X - Home Administration”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Forest and Environment on the following Demands i.e., XXIX - Forest, Science, Technology and Environment, X - Home Administration” be adopted?

(PAUSE)

The Motion is carried and the Report of the Departmentally Related Standing Committee was adopted.

**Item No. III (3):**

MR. CHAIRMAN: Mr. K.V.V. Satyanarayana Raju, present the Reports of the Departmentally Related Standing Committee on Human Resources.

శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు ః అధ్యక్షా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ స్టాండింగ్ కమిటీల ద్వారా చాలా చక్కటి చర్చ జరిగింది. అలాగే, ఈ కమిటీలను ఏర్పాటు చేసినందుకు తమరికి, గౌరవ సభాపతి గారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలా విషయాలలో ఉభయ సభల గౌరవ సభ్యులు కమిటీకి చాలా చక్కటి సూచనలు చేయడం జరిగింది. అలాగే, అధికారులు కూడా సభ్యులు అడిగిన ప్రశ్నలకు చాలా చక్కటి సమాధానాలు చెప్పడం జరిగింది కాబట్టి అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇటువంటి మంచి సాంప్రదాయానికి ఒడిగట్టడం చాలా సంతోషం. స్టాండింగ్ కమిటీలను కొనసాగిస్తే రాష్ట్రానికి మంచి జరుగుతుందని భావిస్తున్నాను.

Chairman Sir, “I beg to present:

“That the Reports of the Departmentally Related Standing Committee on Human Resources on the following Demands i.e., XII-School Education, XIII-Higher Education, XIV-Technical Education, XV -Sports and Youth Services.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Human Resources on the following Demands i.e., XII-School Education, XIII-Higher Education, XIV-Technical Education, XV -Sports and Youth Services.” be adopted?

(PAUSE)

The Reports of the Departmentally Related Standing Committee was adopted.

**Item No. III (4):**

MR. CHAIRMAN: Mr. Arikala Narsa Reddy, present the Reports of the Departmentally Related Standing Committee on Infrastructure Development-II.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, ఇన్‌ఫ్రా-2 స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా సభలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

పార్లమెంట్ తరహాలో దేశంలో మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ఈ స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. అసెంబ్లీలో కాని, కౌన్సిల్‌లో కాని ప్రతి సబ్జెక్ట్‌పై సభ్యులందరికీ మాట్లాడే అవకాశం రావడం లేదు. ఇక్కడ కొంతమందికి అవకాశం వచ్చినా, అసెంబ్లీలో మాత్రం ఎం.ఎల్.ఏలకు ప్రతి సబ్జెక్ట్ మీద మాట్లాడే అవకాశం చాలా తక్కువగా వస్తుంది. ఈ స్టాండింగ్ కమిటీల ఏర్పాటు ద్వారా చాలా మంది సభ్యులు మాట్లాడడానికి ఒక మంచి అవకాశం ఉంటుంది. సభ్యులకున్న అవగాహన ద్వారా ప్రభుత్వానికి మంచి సూచనలు చేసినట్లయితే రాష్ట్ర ప్రజలకు మేలు చేకూరుతుందనే ఉద్దేశ్యంతో సభ్యులంతా ఇన్‌వాల్వ్ అయి కమిటీకి చాలా మంచి సూచనలు చేశారు. మౌలికసదుపాయలు-2 కమిటీ ద్వారా పరిశ్రమలు, విద్యుత్తు మొదలైన సబ్జెక్టులకు సంబంధించి చాలా మంచి సూచనలు చేశామని భావిస్తున్నాము. ఈ సూచనలను ప్రభుత్వం స్వీకరిస్తే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ రోజు ఉచిత కరెంట్‌కు దాదాపు రూ.5,700కోట్లు ఖర్చు పెడుతుంది. విద్యుత్తులో వచ్చే నష్టం అంతా ఉచిత కరెంట్ ద్వారానే వస్తుందని చెబుతూ, అధికారులు చేస్తున్న పొరపాట్లను కప్పిపుచ్చుకున్నే ప్రయత్నం చేస్తున్నారని కమిటీ భావించడం జరిగింది. కమిటీలో ఉన్న గౌరవ సభ్యులు సర్వశ్రీ అమోస్ గారు, చంగల్‌రాయుడు గారు, జయప్రకాష్ నారాయణ గారు, సుధాకర్ రెడ్డి మొదలైన వారు చాల మంచి సలహాలు ఇచ్చారు. సభ్యులు ఇచ్చిన సలహాలన్నింటిని క్రోడీకరించి ప్రభుత్వానికి ఒక నివేదికను ఇవ్వడం జరిగింది. ఒక రైతు 7 గంటల ఉచిత విద్యుత్తును ప్రతి రోజు వాడుకున్నా 5000 యూనిట్లకు మించి కాల్చే అవకాశం లేకున్నా, గంపగుత్తగా ఒక్క రైతు 8,000 యూనిట్లు కాలుస్తున్నారని, సంవత్సరం మొత్తం మీద 20,500 మిలియన్ యూనిట్ల ఉచిత విద్యుత్తును కాలుస్తున్నారని అధికారులు చెబుతున్నారు. మనకు మొత్తం వచ్చే విద్యుత్తు 91,000 మిలియన్ యూనిట్లు ఉంటే, దానిలో దాదాపు 20,500 మిలియన్ యూనిట్లు రైతులు వాడుకుంటున్నారని అధికారులు కమిటీకి కూడా సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ సమాచారం కరెక్ట్‌గా లేదని, ఇది తప్పు అని భావిస్తున్నామని కమిటీ ద్వారా సిఫారసు చేసే ప్రయత్నం చేశాము. ఉచిత కరెంట్‌కు సంబంధించి కాని, వ్యవసాయానికి సంబంధించి గ్రామాలకు క్రొత్త లైన్ల ఏర్పాటు మొదలైన వాటి విషయంలో కమిటీ చేసిన సూచనలను పాటిస్తే దాదాపు రూ.4,500కోట్లు ప్రభుత్వానికి మిగిలే అవకాశం ఉంది. అదే విధంగా, విద్యుత్తు ఛార్జీలను పెంచడానికి సాకుగా విద్యుత్తు ఉత్పత్తిలో, ట్రాన్స్‌మిషన్‌లో 21 శాతం నష్టం వస్తున్నట్లు చెబుతున్న మాట వాస్తవం కాదు. కేవలం 10 శాతానికి మించి నష్టం ఉండదు. కమిటీ చేసిన సూచనలను అమలుపరిస్తే 10 శాతం

నష్టాలను తగ్గించడానికి అవకాశం ఉంటుందని భావిస్తున్నాము. కమిటీ చేసిన సూచనలను ప్రభుత్వం సీరియస్‌గా అమలుపరిస్తే ప్రభుత్వానికి దాదాపు రూ.4500కోట్లు ఆదా అయ్యే అవకాశం ఉంటుంది. ఇవే కాకుండా, శాండ్ పాలసీ మీద, విద్యుత్తు పాలసీ మీద అనేక సూచనలను కమిటీ నివేదికలో పొందుపరచడం జరిగింది. నివేదికను సమర్పించడానికి సహకరించిన గౌరవ సభ్యులకు, శాసన పరిషత్తు అధికారులకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఈ నివేదికను ప్రజెంట్ చేస్తున్నాను.

Chairman Sir, "I beg to present:

"That the Reports of the Departmentally Related Standing Committee on Infrastructure Development–II on the following Demands i.e., XXXV-Energy, XXXVI-Industries and Commerce, XL-Public Enterprises"

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Reports of the Departmentally Related Standing Committee on Infrastructure Development–II on the following Demands i.e., XXXV-Energy, XXXVI-Industries and Commerce, XL-Public Enterprises" be adopted?

(PAUSE)

The Motion is carried and the Reports of the Departmentally Related Standing Committees was adopted.

(తెలుగుదేశం సభ్యులు హర్షధ్వానాలు)

MR. CHAIRMAN: Now, Item No. IV of the Agenda.

(సభా నాయకుడిని ఉద్దేశించి) అక్కడ రిపోర్టు కాబట్టి I beg to lay అని ఇక్కడ వ్రాసుకున్నాము. ఎందుకంటే.. అక్కడ కమిటీలకు సంబంధించిన ఛైర్మన్లు అక్కడున్నారు. ఆ కమిటీ మెంబర్‌గా ఇక్కడ ప్రెజెంట్ చేస్తున్నారు కాబట్టి ఇక్కడ లే అని వ్రాసుకున్నాము. అక్కడ కూడా ప్రజెంట్ అని వ్రాసుకోకుండా లే అని వ్రాసుకోవాలి.

ఉ. 11.40

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయడంలో కీలకపాత్రను వహించి, వాటిని అందుబాటులోకి తీసుకురావడం వల్ల సభ్యులందరూ కూడా ఉత్సాహంగా పాల్గొని బడ్జెట్‌పై ఎక్కువగా చర్చించడానికి అవకాశం కల్పించినట్లయింది. ఈ బడ్జెట్ సమావేశాలలోనే కాకుండా సంవత్సరం పొడవునా అబ్జర్వేషన్ చేయడానికి, అమలు చేయడానికి స్టాండింగ్ కమిటీల కాలపరిమితిని పొడిగిస్తూ తదుపరి నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నాను. మీరు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని, సంక్షేమ కమిటీ తరపున సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి నివేదికను ప్రజెంట్ చేస్తున్నాను.

## 5. ( 2013-14) సంబంధిత స్థాయీ సంఘాల నివేదికలను సభా సమక్షంలో ఉంచుట.

**IV. Laying of Reports of the Departmentally Related Standing Committees (2013-14).**
**Item No. (IV) (1).**

MR. CHAIRMAN: Mr. Gade Srinivasulu Naidu, move the Departmentally Related Standing Committees Report.

SRI GADE SRINIVASULU NAIDU: Chairman Sir, I beg to lay:

"That the Reports of the Departmentally Related Standing Committee on Welfare on the following demands i.e. XXI – Social Welfare, XXII- Tribal Welfare, XXIII-Backward Classes Welfare, XXIV-Minority Welfare."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Reports of the Departmentally Related Standing Committee on Welfare on the following demands i.e. XXI – Social Welfare, XXII- Tribal Welfare, XXIII-Backward Classes Welfare, XXIV-Minority Welfare." be adopted?

(PAUSE)

The Departmentally Related Standing Committee Report was adopted.

**Item No.IV (2):**

MR. CHAIRMAN: Mr. B. Changal Rayudu, move the Departmentally Related Standing Committees Report.

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, కమిటీ రిపోర్ట్‌ను సభలో లే చేయడానికి అనుమతి ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. లే చేసే ముందు, మీ అనుమతితో రెండు నిమిషాలు మాట్లాడాలనుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః చంగల్ రాయుడు గారూ, ముందు రిపోర్ట్‌ను లే చేయండి. I will allow you after laying the Report.

SRI B. CHANGAL RAYUDU: Chairman Sir, I beg to lay:

"That the Reports of the Departmentally Related Standing Committee on Revenue on the following demands i.e. V- Revenue, Registration and Relief, VI-Excise Administration, VII- Commercial Taxes."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Revenue on the following demands i.e. V- Revenue, Registration and Relief, VI- Excise Administration, VII- Commercial Taxes.”

The Departmentally Related Standing Committee Report was adopted.

**Item No.IV (3):**

MR. CHAIRMAN: Mr. B. Changal Rayudu, move the Departmentally Related Standing Committees Report.

SRI B. CHANGAL RAYUDU: Chairman Sir, I beg to lay:

“That the Reports of the Departmentally Related Standing Committee on Irrigation on the following demands i.e. XXXIII- Minor Irrigation, XXXIV- Minor Irrigation.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Irrigation on the following demands i.e. XXXIII- Minor Irrigation, XXXIV- Minor Irrigation.”

The Departmentally Related Standing Committee Report was adopted.

శ్రీ బి. చంగల్ రాయుడు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, స్టాండింగ్ కమిటీలను తీసువచ్చిన ఆశయాలు నెరవేరుతున్నాయని చెప్పడానికి కొన్ని మాటలను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

నేను మూడు స్టాండింగ్ కమిటీలలో సభ్యునిగా ఉన్నాను. మూడు కమిటీలలో కూడా మాట్లాడిన సభ్యులంతా బడ్జెట్‌లో కేటాయించిన ప్రతి ఒక్క పైసా సక్రమంగా వినియోగం జరగాలనీ, రాష్ట్రానికి రావలసిన ఆదాయం సక్రమంగా రావాలని, అధికారుల జాప్యాన్ని, అలసత్వాన్ని గుర్తించి సక్రమ రీతిలో నిధులు ఖర్చు కావాలనే ఉద్దేశ్యంతో సభ్యుల జెండాలను ప్రక్కన పెట్టి, అజెండాలతో మాట్లాడినటువంటి దృశ్యాలను చూస్తే.. గతంలో స్టాండింగ్ కమిటీలు ఉండి ఉంటే శాసన సభలో శ్రీ తరిమెళ్ల నాగిరెడ్డి గారు సభలో రాజీనామా చేసి బయటకు వెళ్లి ఉండే వారు కాదని భావిస్తున్నాను. మిగతా సభ్యులు చెప్పినట్లు.. స్టాండింగ్ కమిటీల ఏర్పాటు ఉద్దేశ్యం నెరవేరే దానికి కమిటీలను కంటిన్యూ చేయించి, సంవత్సరం పొడవునా పని చేసేటట్లు చేస్తే, ప్రభుత్వానికి మంచి నివేదికలు ఇచ్చే దానికి ఉపయోగపడతాయని భావిస్తున్నాను. ఛైర్మన్‌గా మీరు, స్పీకర్‌గా శ్రీ నాదెండ్ల మనోహర్ గారూ, స్పీకర్‌గా పనిచేసిన అనుభవం కలిగినటువంటి మన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారూ కలిసికట్టుగా తీసుకున్నటువంటి స్టాండింగ్ కమిటీల ఏర్పాటు నిర్ణయం విజయవంతం కావాలంటే fullfledged staffను ఇవ్వాలి. ఏదో

తూతూ మంత్రంగా ఇస్తే పని సరిగా జరగదు. Fullfledged staffను ఇచ్చి మంచిగా పని చేయించుకుంటే మంచి ఫలితాలు రావడానికి ఆస్కారం ఉంటుందని ఆశిస్తున్నాను. Thank you Sir.

MR. CHAIRMAN : Presentation of Petition.

## 6. అర్జీల స్వీకరణ

శ్రీ డి. రాజేశ్వరరావు (నామినేటెడ్ ) ః ఛైర్మన్ గారూ, మీ ద్వారా ఈ యొక్క పిటీషన్‌ను అవార్డు చేయడం జరుగుతుంది.

అధ్యక్షా, మల్‌కాజిగిరిలో వీకర్ సెక్షన్ వాళ్లు గత 59 సంవత్సరాలుగా నివసిస్తున్న భూమిపై పట్టా వారసత్వం సర్టిఫికేట్‌ను కలిగి ఉన్నారు. ఎదుటి వారు ఫైరింగ్ చేస్తూ, ఈ భూములను కబ్జా చేశారు. వారు మరల అపీలు చేసుకున్నప్పుడు సంబంధిత తహశీల్దారు, మిగతా అధికారులు పరిశీలించి పట్టా ఒరిజనల్ అని చెబితే, దాదాపు నలుగురు వ్యక్తులు సర్వశ్రీ బాలకృష్ణ, చంద్రయ్య, కిషోర్ సింగ్, అమరావతి గార్లు ప్రభుత్వానికి పిటీషన్ పెట్టుకోవడం జరిగింది. దీనిని కలెక్టర్ గారికి పంపించడం జరిగింది. కలెక్టర్ గారు నివేదిక ఇస్తే కేంద్ర ప్రభుత్వం లాండ్‌ను రిలీజ్ చేస్తుంది కాబట్టి త్వరగా రిపోర్ట్ ఇవ్వమని కలెక్టర్ గారికి అపీలు చేసుకుంటూ, మనకు కూడా అపీలు చేసుకున్నారు కాబట్టి ఈ పిటీషన్‌ను పరిశీలించి, వారికి తగిన న్యాయం చేయాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

(సదరు పిటీషన్‌ను గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు)

SRI C. RAMACHANDRAIAH: The BAC meeting has been held on 15-06-2013 (Saturday) at 11-00 a.m. in the Chambers of the Hon'ble Chairman, A.P. Legislative Council and a decision has been taken to transact the Business in the House. The second meeting of the Budget Session-2013 will be concluding on 21-06-2013. It was further decided that the following subjects i.e. on SC/ST Sub-Plan, Supply of Quality Seeds & Inputs to the Farmers, Essential Commodities, Power Crisis in the State, Primary Education, Slums Act, Regularization of Contract & Outsourcing Employees, respectively. The Government Bills will be taken up during the evening sitting and the other issues, which have been raised will also be taken up on the relevant days. Apart from that, the Hon'ble Members also insisted for establishing separate and an independent Secretariat for the Legislative Council on the lines of Parliament of India. Therefore, the Committee authorized the Hon'ble Chairman, A.P. Legislative Council to constitute a Committee.

MR. CHARIMAN: The decision was important. We have to decide an independent Legislature Secretariat hereafter. That is going to solve all our problems. Definitely, we will constitute a Committee.

Now, the House is adjourned for 15 minutes Tea Break.

(Then the House adjourned at 11-47 a.m.)

12.20pm

(తేనీటి విరామానంతరం సభ మ.12.25ని.లకు పునః ప్రారంభమయింది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

శ్రీ కె. స్వామిగౌడ్ ః అధ్యక్షా, తెలంగాణాపై తీర్మానం పెట్టాలని కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః ఇప్పుడు షార్ట్ డిస్కషన్ ఉంది. దానిపై సభ్యులు మాట్లాడాలి.

శ్రీ కె. స్వామిగౌడ్ః ఇది పెద్దల సభ. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులు అందరికీ తెలుసు కాబట్టి, తెలంగాణాపై తీర్మానం చేయవలసిన అవసరం ఉంది సార్. సభా మర్యాదకోసం మేము ఉదయం మాట్లాడలేదు. దయచేసి ఈ రకంగా తెలంగాణా అంశాన్ని పక్కకుపెట్టడం భావ్యం కాదు. కనీసం విషయం ప్రస్తావించడానికైనా అవకాశం ఇవ్వండి. స్టాండింగ్ కమిటీ నివేదికలను శాసనసభలో సబ్మిట్ చేయడాన్ని అవమానకరంగా భావించాము కాబట్టి సభ్యులందరమూ కలిసి ప్రభుత్వం నుండి వివరణ తీసుకున్నాము. అందువల్ల ఇప్పుడు తెలంగాణా అంశంలో తీర్మానం జరిపేందుకు అవకాశమివ్వండి. చలో అసెంబ్లీ సందర్భంగా జరిగిన అక్రమ అరెస్టులు, సోదాలు, సాచివేత, అణచివేత ధోరణులు అన్నీ తెలిసి కూడా ......

మిస్టర్ ఛైర్మన్ ః దయచేసి కూర్చోండి. There is a limit for this House.

శ్రీ కె. స్వామిగౌడ్ ః సార్, ఇంతకుముందు మేము సహకరించలేదా? తెలంగాణా గురించి మాట్లాడుతుంటే మాత్రం ఈ విధంగా అంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః ఈ ఇష్యూ మనకు ఎంతవరకూ సంబంధమో అంతవరకూ మాట్లాడదాము.

శ్రీ కె. స్వామిగౌడ్ ః సంబంధం అందరికీ ఉన్నది. అందరమూ తెలంగాణా ప్రజలమే.

మిస్టర్ ఛైర్మన్ః ఎవరు కాదు? అందరమూ తెలంగాణావాళ్లమే. నేను ఇక్కడ బి.ఏ. , ఎల్ఎల్బి చదివాను. నాకూ ఈ ప్రాంతంతో సంబంధం ఉంది.

శ్రీ కె. స్వామిగౌడ్‌: తమరు ఇక్కడ చదివారు కాబట్టి ఇక్కడి ప్రజల బాధలు చెప్పడానికి తప్పకుండా అవకాశమివ్వాలి.

మిస్టర్ ఛైర్మన్‌: మరి షార్ట్ డిస్కషన్‌లో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక గురించి ఉన్నది.

శ్రీ కె. స్వామిగౌడ్‌: ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక గురించి నేనేమీ కాదనడం లేదు గానీ, తెలంగాణా తీర్మానం కూడా ముఖ్యమైన అంశమే.

మిస్టర్ ఛైర్మన్ : బి.ఏ.సిలో మనం చర్చించుకున్నాము కదా! ఆ ప్రకారం మనం మాట్లాడుకుందాము.

(గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర రెడ్డి, శ్రీ మహమ్మద్ మెహమూద్ ఆలి తమ తమ స్థానాలలో లేచి నిలబడ్డారు)

శ్రీ కె. స్వామిగౌడ్ : నేను బి.ఏ.సిలో తెలంగాణా రాష్ట్ర తీర్మానం పై మాట్లాడాలని కోరాను.

మిస్టర్ ఛైర్మన్ : నిజమే. కానీ, మనం నిర్ణయం తీసుకోలేదు. ఈ సభకు కొన్ని పరిమితులు ఉన్నాయి. హుందాతనం ఉన్నది. మనం తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకోలేదు. గతంలో శ్రీ నారదాసు లక్ష్మణరావు గారు కూడా రెండు మాటలు మాట్లాడి కూర్చునేవారు. ఇంతవరకూ ఈ విధంగా జరగలేదు. పాతూరి సుధాకర రెడ్డి గారూ! దయచేసి కూర్చోండి.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : మొదటి రోజు సభ కాబట్టి సెంటిమెంట్‌తో కూడుకున్న అంశం ఇది. మాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి.

శ్రీ కె. స్వామిగౌడ్ : ఈ సభలో ఇంతమంది విద్యావేత్తలు ఉన్నారు. ఇక్కడ చర్చ జరగకపోతే ఇంకా ఎక్కడ జరుగుతుంది?

మిస్టర్ ఛైర్మన్‌: ఇప్పటికే చాలా సమయమైంది. షార్ట్ డిస్కషన్ మొదలుపెడదాము.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి ః ఇంతవరకూ సభకు జరిగిన అవమానం గురించి మాట్లాడుకున్నాము. అందుకు మేము సహకరించాము కదా! మరి ఇప్పుడు తెలంగాణా అంశంపై మాట్లాడుతుంటే సమయం అయిపోతోందంటే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ః అజెండా ప్రకారం సభను నిర్వహించుకుంటున్నాము. How can I allow you?

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి ః వాయిదా తీర్మానాలను కూడా అలౌ చేయలేదు. ఇలా అయితే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ః బి.ఏ.సిలో నిర్ణయించినట్లుగా మనం నడుచుకోవాలి. సభను జరగనివ్వండి. దేనికైనా ఒక లిమిట్ ఉంటుంది.

శ్రీ కె. స్వామిగౌడ్ః మేము సభా మర్యాదను గౌరవించాము. తెలంగాణా అంశం వచ్చేసరికి ఈ విధంగా అంటే ఎలా? దయచేసి మాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి ః కొత్తగా ఎన్నికైన సభ్యులము కాబట్టి మా మనోభావాలను తెలియచేసే అవకాశం మాకు ఇవ్వాలని కోరుతున్నాము. తెలంగాణా మా జన్మహక్కు. దానిపై సభలో తీర్మానం చేయాలని కోరుతున్నాము.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర రెడ్డి, శ్రీ కె. స్వామిగౌడ్, శ్రీ మహమ్మద్ మెహమూద్ ఆలీ ప్లకార్డులతో వెల్‌లోకి వచ్చారు.)

("అణచివేత, సాచివేత, దాటవేత ఇవేనా మీ మూడు రంగుల పార్టీ విధానం' , 'ప్రజలు బలిదానాలు చేస్తున్నారు, ప్రభుత్వమా నీకు చలనం లేదా?" , ' తెలంగాణా కోసం ఉద్యమిస్తే ఉక్కుపాదం మోపుతారా' అనే ప్లకార్డులను గౌరవ సభ్యులు వెల్‌లో ప్రదర్శించసాగారు.)

12.30 p.m.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభాపక్ష నేత శ్రీ కె.స్వామిగౌడ్ మరియు గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి మరియు శ్రీ మహమ్మద్ మెహమూద్ అలి గౌరవ చైర్మన్ వెల్ వద్దకు చేరి జై తెలంగాణ అంటూ ప్లకార్డ్స్ చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ కె. స్వామిగౌడ్: మీరు ఈ సభకు తండ్రిలాంటి వారు. గౌరవ సభ్యులు వెలిబుచ్చే అభిప్రాయాలను తెలుసుకోవాల్సిన అవసరముంది.

MR. CHAIRMAN: Nothing will go on record.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: కొత్తగా ఎన్నికైన సభ్యులం కాబట్టి మాకు తెలంగాణ అంశంపైన మాట్లాడే అవకాశం కల్పించాలి. ఇవాళ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజానీకం చూస్తోంది. మా అభిప్రాయాన్ని చెప్పేందుకు అవకాశం కల్పించండి.

శ్రీ కె. స్వామిగౌడ్: ఏ రాజకీయ నాయకులైతే తెలంగాణ ప్రజలకిచ్చిన వాగ్ధానాలను మరచిపోయారో ఆ మాటలను మేం మరొకసారి సభాముఖంగా గుర్తుచేస్తాం. కాబట్టి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: గౌరవ సభ్యులు ప్రస్తావించే అంశానికి అభ్యంతరం చెప్పకుండా అవకాశం కల్పించండి.

మిస్టర్ చైర్మన్: పోడియం దగ్గరకు వచ్చి మాట్లాడేందుకు అవకాశం కల్పించమని కోరడం ఎంతవరకు సబబుగా ఉంటుందో మీరే చెప్పండి? Please go to your seats Swamy Goud garu.

(పోడియం దగ్గర నిల్చొని ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు తమ తమ స్థానాలకు వెనుదిరిగారు)

మిస్టర్ చైర్మన్: దేనికైనా ఒక సమయం, ఒక సందర్భం ఉంటుంది. నిన్న బి.ఏ.సి. సమావేశంలో మీరు ప్రస్తుత అంశాన్ని రైజ్ చేయడం జరిగింది. కానీ ఎటువంటి నిర్ణయం ఆ అంశం పైన తీసుకోలేదు. బి.ఏ.సి. లో తీసుకొన్న నిర్ణయాలను లీడర్ ఆఫ్ ది హౌస్ సభలో చదివి వినిపించారు. సమయం ఎక్కువైంది కాబట్టి ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక అంశాన్ని చర్చించాలని నిర్ణయించుకున్నాం. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడతారు, దయచేసి కూర్చోండి. మాట్లాడండి మినిస్టర్ గారు.

SRI C.RAMACHANDRAIAH: Let them come in a proper form and let the Chair decide.

శ్రీ పాలడుగు వెంకటరావు: జీరో అవర్‌లో ఒక అంశం గురించి ప్రస్తావించాలని కోరాను. మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ చైర్మన్: అజెండా ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికపైన షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేయదలిచాం. దయచేసి అందుకు సహకరించండి వెంకటరావు గారు.

(మరొకసారి తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు గౌరవ చైర్మన్ పోడియం దగ్గరకు చేరి జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ కె.స్వామిగౌడ్: గౌరవ మంత్రి గారు ప్రాపర్ ఫార్మ్‌లో తెలంగాణ అంశాన్ని ప్రస్తావించమని చెబుతున్నారు. వాయిదా తీర్మానం రూపంలో మేమిచ్చిన అంశాన్ని మీరు తిరస్కరించడం జరిగింది. అవకాశం ఇవ్వండి పూర్తి స్థాయిలో సభకు వివరిస్తాం. బయట తెలంగాణ ప్రజానీకం సభ వైపు చూస్తోంది. వారి ఆకాంక్షలకు అనుగుణంగా వారు మాకిచ్చిన గౌరవాన్ని మేం నిలబెట్టుకోవాల్సిన అవసరముంది. దయచేసి మాకు మాట్లాడే అవకాశం కల్పించండి.

MR.CHAIRMAN: Nothing will go on record.

SRI C.RAMACHANDRAIAH: Sir, this is the allegation that is being levelled continuously which has been contradicted by the Government. It is unfair on the part of the Opposition Members.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: సార్, ఆ విషయం వాస్తవమేనని మీరు ఒప్పుకున్నారు కదా!

SRI C.RAMACHANDRAIAH: The Government has not committed any mistake. Let it go on record.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: సార్, మీరు ఇటువంటి విరుద్ధమైన ప్రకటన చేయడం వల్లే మాకు కోపం వస్తోంది. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు అనుకూలమని చెబుతుంది, మరో వైపు సభ దగ్గరకు వచ్చే సరికి చెప్పిన మాటకు కట్టుబడి ఉండటం లేదు. ఆ అంశంలో అన్ని పార్టీల వైఖరి అలాగే ఉంటోంది.

మిస్టర్ చైర్మన్: నేను తెలంగాణ అంశం పైన మాట్లాడేందుకు అవకాశం ఇస్తానని చెప్పాను కానీ ఈరోజే అని స్పెసిఫిక్‌గా ఏమి చెప్పలేదు.

(సభకు అంతరాయం)

శ్రీ కె.స్వామిగౌడ్: అధ్యక్షా, మా పార్టీ ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికకు వ్యతిరేకం కాదు. మొదట తెలంగాణ అంశంపైన చర్చించిన తరువాత ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికపైన చర్చపెట్టంటి. మేం కూడా ఆ అంశంపైన ప్రస్తావిస్తాం.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు (హైదరాబాద్ లోకల్ అథారిటీస్ ) : సార్, ఈ రోజు అజెండా ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక అంశాన్ని చర్చించేందుకు అవకాశం ఇవ్వండి. చాలా ప్రాధాన్యత సంతరించుకున్న అంశం. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలు ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తున్నారు.

(సభకు అంతరాయం)

శ్రీ కె.స్వామిగౌడ్: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు మేం వ్యతిరేకం కాదు సార్. తెలంగాణ అంశం మీద మాట్లాడే అవకాశం ఇవ్వండి. మీరు మాట్లాడేందుకు అవకాశం ఇస్తేనే మా స్థానాలకు వెళ్లి కూర్చుంటాం. కాబట్టి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ చైర్మన్: నేను మాట్లాడేందుకు అవకాశం ఇస్తానని చెప్పాను కానీ, ఇప్పుడు అని స్పెసిఫిక్‌గా ఏమి చెప్పలేదు.

శ్రీ కె.స్వామిగౌడ్: సార్, మీ మాటకు విలువనిచ్చి శాసనమండలికి జరిగిన అవమానం గురించి ప్రస్తావించిన అంశానికి ప్రాధాన్యత నిచ్చి సభ సజావుగా జరిగేందుకు సహకరించాం.

మిస్టర్ చైర్మన్: నేను కూడా మీకు సహకరిస్తాను. దయచేసి ప్రాపర్ ఫార్మ్‌లో రండి. ముందు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మీరు ఇప్పుడే అవకాశం ఇవ్వమని పట్టువిడుపులకు పోకండి. I will talk to you later. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

శ్రీ కె.స్వామిగౌడ్: మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుంటే ఎట్లా సార్? బయట పోలీస్ వాళ్లు మమ్మల్ని అణగదొక్కుతున్నారు. సభలో మీరు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుంటే ఎట్లా సార్.

మిస్టర్ చైర్మన్: సభా మర్యాదలను కాపాడవల్సిన బాధ్యత అందరి పైన ఉంటుంది. దయచేసి మీరు అలా మాట్లాడకండి. చైర్‌కు సహకరించండి. నేను కూడా తెలంగాణలోని ఉస్మానియా యూనివర్శిటీలో విద్యాభ్యాసం చేశాను. అన్ని విషయాలు కూడా నాకు తెలుసు. I will talk with the other leaders. I will talk to you. Later I will give you an opportunity on the subject. దయచేసి సహకరించండి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అన్ని విషయాలు తెలిసిన మీరే ఇలా మాట్లాడితే ఎట్లా సార్. మీరు వారితో చర్చించిన తరువాతే తదుపరి కార్యక్రమాన్ని చేపట్టండి. సభ సజావుగా జరిగేందుకు మేం సహకరిస్తాం.

మిస్టర్ చైర్మన్: ఈరోజే సభ ప్రారంభమైంది. ఇంకా నాలుగు రోజుల సమయం ఉంది. మీరు కోరినట్టుగా వెంటనే తెలంగాణ అంశాన్ని చర్చించాలని పట్టుబట్టడం సమంజసం కాదు. మీకు కూడా ఈరోజు తొలి సభ కాబట్టి సహకరించండి.

శ్రీ కె.స్వామిగౌడ్: మొదటి రోజు కాబట్టి తెలంగాణ ప్రాంతంలోని బిడ్డలకు జరుగుతున్న అన్యాయం గురించి మీ ముందు తెలియజెప్పేందుకే అవకాశం ఇవ్వమని కోరుతున్నాం.

MR.CHAIRMAN: I contested to the Osmania University from the Graduates Constituency packed by all Telangana Graduates. ఆ బాధతోటే నేను చెబుతున్నాను. నేను లీడర్ ఆఫ్ ది హౌస్‌తో చర్చించిన తరువాత మీకు మాట్లాడే అవకాశం ఇస్తాను. దయచేసి సహకరించండి. అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. I will call three of you to the meeting. దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: చైర్మన్ గారు తెలంగాణ వాదే అనుకొని మేం మాట్లాడుతున్నాం సార్. మీకు గౌరవం ఇస్తున్నాం. దయచేసి తెలంగాణ అంశంపైన మాట్లాడే అవకాశం కల్పించండి.

మిస్టర్ చైర్మన్: అందుకోసమే సుధాకర్ రెడ్డి గారు, ఈరోజు ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికకు సంబంధించిన అంశాన్ని సభలోచర్చించాలని నిర్ణయించడం జరిగింది. దయచేసి మీరు సహకరించండి. చాలా మంది సభ్యులు ఆ అంశం పైన మాట్లాడాలనుకొంటున్నారు. అందరి అభిప్రాయాలను మనం గౌరవించాలి.

శ్రీ కె.స్వామిగౌడ్: ఎస్సీ ఎస్టీ సంక్షేమం పైన వాళ్లకంటే మాకు ఎక్కువ శ్రద్ధ ఉంది. కానీ నిన్న చలో అసెంబ్లీ కార్యక్రమ సందర్భంగా జరిగిన అన్యాయం పైన సభలో మాట్లాడకుంటే ఎట్లా?

మిస్టర్ చైర్మన్: లీడర్ ఆఫ్ ది హౌస్ ప్రాపర్ ఫార్మ్‌లో రమ్మన్నారు. ఆ రూపంలో మీరు లేవనెత్తే అంశాన్ని ప్రస్తావించండి. తప్పకుండా మీకు అవకాశం ఇస్తాను. సభ సజావుగా జరిగితేనే మీకు అవకాశం

వస్తుంది. మీరు లేవనెత్తే అంశాలకు పరిష్కారం దొరకుతుంది. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: సభ గౌరవాన్ని పెంచేందుకే మేం ఉదయం కూడా సభ సజావుగా జరిగేందుకు తోడ్పాటునందించాం. మీరే రూల్స్ ప్రకారం వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టమనికోరగా, ఆ ప్రకారమే మేం వాయిదా తీర్మానానికి అనుమతి కోరాం. మీరు అనుమతించలేదు.

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, సభ రూల్స్ ప్రకారమే నడుస్తోంది.

(సభకు అంతరాయం)

నన్ను చెప్పనీయండి. Sir, the House is being run by the established rules and procedure that has been laid by the entire House and according to those rules and traditions we have decided to conduct the business and prioritized the items. If they want to have the discussion, let them talk to the Chairman and the Chairman can decide it.

శ్రీ కె.స్వామిగౌడ్: గౌరవ మంత్రి గారు రూల్స్ గురించి మాట్లాడుతున్నారు సార్. 610 జి.వో.ను ఇంప్లిమెంట్ చేయడంలోప్రభుత్వం విఫలమైంది. లోక్‌సభలో యు.పి.ఏ. ప్రభుత్వం చెప్పిన మాటకు విలువ లేదు. డా.బి.ఆర్. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి విలువలేదు. ఆనాటి కేంద్ర హోం మంత్రి శ్రీ పి. చిదంబరం చెప్పిన మాటకు విలువలేదు. కానీ ఏ రూల్స్ గురించి గౌరవ మంత్రి గారు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. తెలంగాణ ప్రాంత ప్రజానీకానికి జరిగిన, జరుగుతున్న అన్యాయాన్ని ప్రస్తావించేందుకు మీరు అవకాశం ఇవ్వడం లేదు.

MR. CHAIRMAN: Nothing will go on record.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి: మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం సార్. మన హక్కులను కాపాడుకోకపోతే ఎట్లా? తెలంగాణ ప్రజానీకం మనోభావాలు దెబ్బతింటున్నాయి. జరిగిన అన్యాయం గురించి ప్రస్తావిస్తాం. దయచేసి అవకాశం ఇవ్వండి.

12.40

MR. CHAIRMAN: Nothing will go on record….

శ్రీ కె.స్వామిగౌడ్: (ఇంకనూ వెల్‌లోనే నిలబడి) తెలంగాణ ప్రాంతంలో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి సభలో మాట్లాడడానికి మీరు అవకాశం.....

మిస్టర్ ఛైర్మన్: ఈ విధంగా చేస్తే చర్చ జరుగుతుందనా మీ ఉద్దేశ్యం?

శ్రీ డి.రాజేశ్వర రావు: (మైకు లేకుండా) తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఎస్.సి., ఎస్.టి.ల గురించి మాట్లాడే అవకాశం ఇవ్వండి.

శ్రీ కె.స్వామిగౌడ్: (ఇంకనూ వెల్‌లోనే నిలబడి) మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము. ప్రజాస్వామ్యాన్ని కూడా ఈ విధంగా అవమానపరిస్తే ఎలా? మీరు వ్రాసిన పుస్తకంలోని రూల్స్ ప్రకారమే మాట్లాడుతున్నాము సార్.

మిస్టర్ ఛైర్మన్: (వెల్‌లోని సభ్యులను ఉద్దేశించి) ఈ విధంగా చేస్తే సభ జరగదని మీకు తెలుసు, అందరికీ తెలుసు. మీ డిమాండు ఉంది కదా! సమయం చాలా తక్కువ ఉంది. మీకు సమయం ఇస్తాము. ఆ సమయంలో మనం డిస్కస్ చేద్దాము. సభను సజావుగా జరగనివ్వండి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: (వెల్‌లోనే నిలబడి) లక్షలాది మంది తెలంగాణ ప్రజలు తెలంగాణ కోసం ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేపడితే ఉక్కు పాదాలతో అణచివేస్తుంటే ఏమి చేయాలి సార్.

మిస్టర్ ఛైర్మన్: (వెల్‌లోని సభ్యులను ఉద్దేశించి) సభను సజావుగా జరపకుండా వాయిదా వేసుకుంటూ పోతే బాగుంటుందా చెప్పండి?

శ్రీ పితాని సత్యనారాయణ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, తమరు ఇచ్చిన నేటి అజెండాను గౌరవించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. గౌరవ సభ్యుల సమస్యలు, బాధలకు, తెలంగాణ పోరాటానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదు, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు. అందుచేత, ఛైర్మన్ గారు ఇచ్చే రూలింగ్‌ను, సభా సాంప్రదాయాలను గౌరవించుకోవాలనే ఆలోచనతో ఉండాలి. Please respect the Chair.

శ్రీ కె.స్వామిగౌడ్: (ఇంకనూ వెల్‌లోనే నిలబడి) "కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని" పెద్దలు చెప్పింది చాలా బాగుంది. కానీ, దాదాపు 150 పండుగలు, తేదీలు గడిచిపోయాయి. ఎప్పుడు తెలంగాణ ఇస్తారు? ఇంకా ఎంతమంది బిడ్డలు ప్రాణాలు కోల్పోవాలి?

(సభ్యులు సర్వశ్రీ కె.స్వామిగౌడ్, పాతూరి సుధాకర్ రెడ్డి, మహమ్మద్ మెహమూద్ అలీ ఇంకనూ వెల్‌లో నిలబడి "జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ ఛైర్మన్: ఈ విధంగా అయితే సభ జరగదు కదా! మీకు సభ సజావుగా జరగాలని ఉంటే వెళ్లి కూర్చోండి.

శ్రీ కె.స్వామిగౌడ్: (ఇంకనూ వెల్‌లోనే నిలబడి) అధ్యక్షా, ఇది 11 సంవత్సరాల నుంచి ఉన్నటువంటి సమస్య.

మిస్టర్ ఛైర్మన్: అది ఎవరూ కాదనరు. He said that ‘we will discuss’.

(సభలో అంతరాయం)

శ్రీ డి.రాజేశ్వర రావు: (మైకు లేకుండా) అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి.లు పుట్టుకతోనే బాధలు, నష్టాల్లో ఉన్నారు. కాబట్టి వారి గురించి ముందు డిస్కస్ చేయాలి.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు: (మైకు లేకుండా) అధ్యక్షా, దొరలకు ఏమి తెలుస్తుంది బాధ. ఎస్.సి., ఎస్.టి.ల బాధలు మాకు తెలుసు.

(సభలో అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: (వెల్‌లోని సభ్యులను ఉద్దేశించి) మీరు సభ జరగకూడదనే ఉద్దేశ్యంతోనే వచ్చారు. రోజూ ఈ విధంగానే చేస్తారు. మీకు సభ జరగాలని ఉంటే కూర్చుని డిస్కస్ చేసిన తరువాత ఒక పద్ధతి ప్రకారం రండి, తర్వాత చేద్దాము. ఇక్కడ ఎవరూ కాదనలేదు. ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడారు. మాట్లాడడానికి ఒక పద్ధతి ఉంది. అక్కడ చేసినట్లు ఇక్కడ చేస్తే కాదు.

శ్రీ కె.స్వామిగౌడ్: (ఇంకనూ వెల్‌లోనే నిలబడి) తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను కూడా గౌరవించండి.

(సభలో తీవ్ర అంతరాయం)

శ్రీ ఆర్. పద్మరాజు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, గౌరవ సభ్యులయొక్క ఆవేదనను అందరూ అర్థం చేసుకున్నారు. వారు ఉదయాన్నే వాయిదా తీర్మానాన్ని ఇచ్చారు. కొన్ని అనివార్య కారణాల వల్ల మీరు దానిని అనుమతించడం జరగలేదు. Whatever it may be, there are certain procedures and rules that have to be followed. సభ్యులు క్రొత్తగా వచ్చినప్పటికీ వారికి రూల్స్ తెలియవని నేను అనను గానీ, ఈ ప్రొసీజర్స్, రూల్స్‌ను పాటించవలసిన బాధ్యత మనపై ఉంది. వారి సెంటిమెంట్లనూ, వారిలో ఉన్న బాధను ఎవరూ తప్పు పట్టడం లేదు. సమయం వచ్చినపుడు వారు ప్రాపర్ ఫార్మ్‌లో వచ్చి అడగడం సవ్యమే. మన అమూల్య సమయాన్ని ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌పై సభలో చర్చించడానికి

వినియోగిస్తున్నాము కాబట్టి గౌరవ సభ్యులు అర్థం చేసుకుని వారి సీట్లలో కూర్చుని ఆ విషయంలో గౌరవ ఛైర్మన్ గారితో మాట్లాడి వారు దానిని నెరవేర్చుకోవడానికి ఖచ్చితమైన రీతిలో రావాలి.

శ్రీ కె.స్వామిగౌడ్: (ఇంకనూ వెల్‌లోనే నిలబడి) తెలంగాణ బతుకలు ఎట్లా ఉన్నాయో, ఎస్.సి., ఎస్.టి.ల బతుకులు కూడా అట్లానే ఉన్నాయి. ఆ సబ్‌ప్లాన్‌ను మీరు అమలు చేసేది లేదు, పెట్టేది లేదు....

SRI R. PADMARAJU: (Addressing the Members of T.R.S. who came near Podium) I am not against for your sentiments.

(సభలో తీవ్ర అంతరాయం)

శ్రీ బి.చంగల్‌రాయుడు: ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ తెచ్చింది ఈ ప్రభుత్వమే.

శ్రీ కె.స్వామిగౌడ్: (ఇంకనూ వెల్‌లోనే నిలబడి) ఈ ప్రభుత్వం తెచ్చింది కరెక్టే. మేము దానిని అమలు చేయడానికి వ్యతిరేకం కాదు.

(సభలో తీవ్ర అంతరాయం)

శ్రీ ఆర్. పద్మరాజు: అధ్యక్షా, ఈ విధమైన వితండవాదం అయితే సభ సజావుగా జరగదు. దయచేసి సభ్యులు అర్థం చేసుకుని వారి స్థానాలలో వెళ్లి కూర్చోవాలి.

MR. CHAIRMAN: Mr. Goud, go to your seat. మీరు ఏమైనా సహకరిస్తే వారితో మాట్లాడి సమయాన్ని కేటాయించడానికి ఏర్పాటు చేస్తాము. లేదంటే మీరు ఈ విధంగానే చేస్తామంటే, అది వేరే విషయం.

శ్రీ కె.స్వామిగౌడ్: (ఇంకనూ వెల్‌లోనే నిలబడి) మీరు ఎవరితో మాట్లాడతారో మాట్లాడండి సార్. దయచేసి తెలంగాణ తీర్మానంపై మాట్లాడడానికి మాకు అవకాశం ఇవ్వండి.

(సభలో అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: (వెల్‌లోని సభ్యులను ఉద్దేశించి) మీరు ఈ రోజు ఏమైనా సహకరిస్తే దీనిపైన మాట్లాడగలుగుతాము. మళ్లీ రేపు మాట్లాడాలంటే కష్టం.

శ్రీ కె.స్వామిగౌడ్: (ఇంకనూ వెల్‌లోనే నిలబడి) మా తెలంగాణ ప్రజలకోసం రిక్వెస్ట్ చేయడం మా ధర్మం. మా రిక్వెస్ట్‌ను మీరు అణచివేస్తామంటే అది మాకు....

మిస్టర్ ఛైర్మన్: (వెల్‌లోని సభ్యులను ఉద్దేశించి) ఇది అణచివేత అంటే ఆ మాట నేను వాడాలి. ఎవరు అణచివేత ఇక్కడ? మీరు వెల్‌లోకి వచ్చి చేసేది అందరూ చూస్తూనే ఉన్నారు. ఇది అణచివేతనా? The Government also came forward to accommodate your views. తప్పకుండా వారిని పిలిచి మాట్లాడదామని నేను కూడా చెప్పాను. The Minister is ready with reply for short discussion on SC/ST Sub-Plan. రోజూ ఈ విధంగానే చేస్తామంటే ఎవరూ సహకరించరు. నేను మీకు సహకరించాలంటే ఒక పద్ధతి ప్రకారం రండి. దాని గురించి ఈ సభ పూర్తయ్యేలోగా చేద్దాము. దీనిని సామరస్యంతో చేయాలనే ఉద్దేశ్యంతో నేను చెబుతున్నాను. ఒక్క రోజులో చేసేది కాదు ఇది. మీకు తెలుసు, నాకు తెలుసు. సభలో ఒక పద్ధతి ప్రకారం ఉంటే మీ హుందాతనం కూడా పెరుగుతుంది.

12.50pm

శ్రీ కె. స్వామిగౌడ్ ః (వెల్‌లో నిలబడి) అధ్యక్షా, తెలంగాణ ప్రజల గొంతు విప్పడానికి అవకాశం ఇవ్వడం లేదు కాబట్టి, మేము ఈరోజు బాధతో సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

శ్రీ మహమ్మద్ మెహమూద్ అలీ ః అధ్యక్షా, వాకౌట్ చేసి వెళ్లే ముందు ఒక్క మాట. ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళికను స్వాగతిస్తూ, అదేవిధంగా మైనారిటీలకు కూడా ఉప ప్రణాళికను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(తెలాంగాణాపై తీర్మానం కోసం సభలో మాట్లాడడానికి అవకాశం ఇవ్వనందుకు నిరసనగా సర్వశ్రీ కె.స్వామిగౌడ్, పాటూరి సుధాకర్ రెడ్డి, మహమ్మద్ మెహమూద్ అలీ సభ నుండి వాకౌట్ చేశారు.)

మిస్టర్ ఛైర్మన్ ః వారి అజెండా వారికి ఉన్నప్పటికీ కూడా, చర్చ అవసరమనేది వారు గుర్తించారు. Really it is an appreciable gesture on the part of the Members.

శ్రీ పాలడుగు వెంకట్రావు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మీ ఓపికకు ధన్యవాదాలు. కాని ఇతరుల యొక్క సమయం మాత్రం వృథా అవుతోంది.

మిస్టర్ ఛైర్మన్ ః వారి అభ్యర్థనని మనం విన్నాం, మన పాయింట్‌ని కూడా వారు అర్థం చేసుకున్నారు. They did not want to stop the proceedings అవునా? కాదా?

SRI PALADUGU VENKATA RAO: Sir, you are absolutely correct.

SRI C. RAMACHANDRAIAH: You have very intelligently handled the situation, with patience.

MR. CHAIRMAN: Sri Paladugu Venkata Rao, now, please go ahead with Special Mention.

## 7. ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పాలడుగు వెంకట్రావు : రాష్ట్రంలో ఉన్నత పాఠశాలల నుండి కళాశాలల వరకు ప్రవేశాలు జరుగుతున్నాయి. కాబట్టి నేను తమ దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే, అనేకమంది పేదవారితో గాని పెద్దవారితో మాట్లాడినప్పుడు ఫీజులు అబ్‌నార్మల్‌గా ఉన్నాయనేది తెలిసింది. మామూలుగా పది శాతం లేదా ముప్పది శాతం పెంచడమనేది కాకుండా కార్పొరేట్ లెవల్‌లో ఎడ్యుకేషన్ పేరుతో ఈ దేశాన్ని మనం దోచుకోవచ్చనే ఉద్దేశ్యంతో టెక్నికల్ కళాశాలలో గాని మామూలు కళాశాలలో గాని ఫీజులు విపరీతంగా పెంచుతున్నారు. ఇది ఎక్కడో ఒక చోట ఫుల్‌స్టాఫ్ పెట్టకపోతే మన ప్రభుత్వం ఒక స్పెక్టేటర్‌గా ఉండడం నాకు ఇష్టం లేదు. లేదంటే ఉద్యమాలకు వెళ్లాల్సిన అవసరం వస్తుంది. నేను గౌరవ మంత్రి గారిని కోరేది ఏమిటంటే, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా కూడా ఈ రకమైనటువంటి అబ్‌నార్మల్ ఫీజులు లేవు. ఒక మామూలు పిల్లవాడు ఉన్నత పాఠశాలలో చదువుకోవాలంటే రూ.40వేల నుండి రూ.50వేల వరకు వసూలు చేస్తున్నారు. కళాశాలల్లో లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఆ రకంగా ఫీజులు కట్టేవారిలో ఎంతోమంది పేద వారున్నారు. పేదవారు ఆ రకమైనటువంటి ఫీజులు కట్టలేకపోతే నా బిడ్డకు భవిష్యత్తు లేదని వారు బాధపడుతున్నారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. ఒక ప్రక్క మనం విద్యార్థులకు ఎంతో న్యాయం చేయాలని అనుకుంటే, ఇంకో ప్రక్కన దోపిడి జరుగుతోంది. ఇది గౌరవ మంత్రి వర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అట్టడుగున ఉన్న పేద ప్రజలందరికి అన్యాయం జరుగుతోంది. కాబట్టి, దీనికి ఎక్కడో, ఒక చోట ఫుల్‌స్టాప్ పెట్టాలని మనవి చేస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : ప్రైమరీ ఎడ్యుకేషన్ మీద చర్చ ఉంది కదా. దానిలో దీనిని కూడా కలిపి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: Now, we will take up item No.V of the Agenda.

## 8. లఘు చర్చ.

ఎస్సి.ఎస్టి. ఉపప్రణాళిక అమలు కోసం తీసుకున్న చర్యల గురించి.

**SHORT DISCUSSION ON MEASURES TAKEN FOR IMPLEMENTATION OF SC/ST SUB-PLAN:**

శ్రీమతి పమిడి శమంతకమణి (అనంతపూర్) : అధ్యక్షా, నూతనంగా ఎన్నిక కాబడిన శాసన మండలి సభ్యురాలిగా నాకు మొట్టమొదటి రోజే ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళిక మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదటగా మీకు దన్యవాదాలు తెలుపుతూ, ఈరోజు ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళిక గురించి మాట్లాడేటప్పుడు ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళికకు సంబంధించిన మంత్రులు ఇక్కడ ఉంటారని భావించాము. కాని చిట్టచివరకు సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు మా మీద దయ ఉంచి సభలో ఉన్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళిక గురించి ఆలోచన చేసినప్పుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఆ రోజుల్లో ఎస్సీ/ఎస్టీలు అనుభవిస్తున్న కటిక దారిద్ర్యాన్ని, కుల వివక్షకు గురైనటువంటి అనేకమందిని దృష్టిలో ఉంచుకొని ఆరోజు రాజ్యాంగంలో ఎస్సీ/ఎస్టీల యొక్క హక్కులను రక్షిస్తూ, వారి పిల్లలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలనే ఆలోచనతో ఆయన భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. అరవై సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళికను ఇందిరమ్మ కలలు అని చెప్పడం జరుగుతోంది. ఆరోజు గరీబీ హటావో అనే నినాదంతో శ్రీమతి ఇందిరా గాంధీ ప్రజా నాయకురాలైనారు. కానీ అరవై సంవత్సరాలైనా కూడా ఎస్సీ/ఎస్టీల్లో గరీబీతనం పోలేదు. మురికి వాడలు మురికి వాడలుగానే ఉన్నాయి. హరిజన వాడల్లో మౌలిక సదుపాయాలు లేక ఎంతమంది బాధపడుతున్నారో మనందరికీ తెలుసు. ఈరోజు కలలు అన్నారు. కలలు ఎప్పుడూ వస్తాయి? కంటినిండ నిద్ర ఉన్నప్పుడే కలలు వస్తాయి. కడుపునిండా తిండే లేదు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మరోప్రక్క కరెంటు లేక రైతులు కూడా పంటలు పండించుకోలేక బాధపడుతున్నారు. కాబట్టి ఇది ఇందిరమ్మ కలలు కాదు అధ్యక్షా, కలలు కల్లలు అయ్యాయి. మొన్న జరిగిన స్థాయి సంఘాల్లో చూసుకుంటే రూ.2518కోట్లు ఫ్రీజ్ అయ్యాయని తెలిపారు. ప్రభుత్వ భాషలో ఫ్రీజ్ అంటే నిలువ అధ్యక్షా. మా భాషలో కోత అని అధ్యక్షా. రూ.2518కోట్లు అంత మొత్తం ఈరోజు ఎందుకు ఫ్రీజ్ అయ్యాయి? దానిని బట్టే ప్రభుత్వానికి ఎస్సీ/ఎస్టీల మీద ఎంత ప్రేమ ఉందో తెలుస్తున్నది. రూ.2518కోట్లు ఫ్రీజ్ అయ్యాయంటే, మా పిల్లల పుట్టుక ఫ్రీజ్ అయ్యిందా? మా పిల్లల చదువు ఫ్రీజ్ అయ్యిందా? మా జాతి అభివృద్ధి ఫ్రీజ్ అయ్యిందా? ఏది ఫ్రీజ్ అయింది?

మ 1.00

గతంలో ఫ్రీజ్ అయిన డబ్బును మరొకసారి దీనికి వాడవచ్చు కదా? కానీ లేదు. ఎప్పుడైతే చంద్రబాబునాయుడుగారు ఎ.బి.సి.డి వర్గీకరణకు అండగా ఉండి, నేను పెద్దన్నగా మీకు నిలబడతానన్నపుడే మా జాతి మంత్రి సోదరులందరూ కూడా సుడిగాలిలాగ జిల్లాల పర్యటనలు చేశారు. ఎందుకంటే ఒక సంవత్సరంలో ఎన్నికలుంటాయి కాబట్టి ఎస్.సిలయొక్క అభిమానాన్ని చూరగొనాలనీ, గతంలో చేసిన తప్పులను మభ్యపెట్టాలనే ఉద్దేశ్యంతో ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌ను ప్రజలముందుకు తీసుకెళ్ళారు. అయితే ఆరంభశూరత్వంలాగా రాజువెడలె సభకు అన్నట్లుగా మంత్రులందరూ జిల్లాలకు వచ్చి ప్రారంభోత్సవాలు చేసి లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టారు. కానీ తీరా చూస్తే గతంలో సాంఘిక సంక్షేమశాఖ ద్వారా మాకు వస్తున్న నిధులు, ఇతర శాఖల నుంచి వచ్చే డబ్బును అంతా కలిపి ఫ్రీజ్ చేసి మా ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కు ఇవ్వడం జరుగుతోంది. విద్య, త్రాగునీరు, పింఛన్లు, గృహనిర్మాణం, జలయజ్ఞం, అమ్మహస్తం అన్నీ ఈ బడ్జెట్‌లోనే మేము నడుపుకోవాలి గానీ, భవిష్యత్తులో మా పిల్లలు పెరిగి పెద్దవారైన తరువాత ఖర్చుపెట్టుకోవడానికి వేరే శాఖ నుండి ఎప్పుడిస్తారు?

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళేది ఎస్.సి, ఎస్.టిలే. ఆ పాఠశాలల దుస్థితి ప్రతిరోజూ మనం టెలివిజన్‌లో చూస్తున్నాము. ప్రాథమిక శాఖ మంత్రిగారు చదివిన పాఠశాల ఏ దుస్థితిలో ఉందో బాగా ఘనంగా చూపించారు. ఈ రకమైన పాఠశాలలు ఎప్పుడుంటాయో, ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి. మరొకప్రక్క ఆ పాఠశాలలలో పిల్లలు కానీ, పిల్లలకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు కానీ లేరు. చదువు చెప్పడానికి పుస్తకాలు, వేసుకోవడానికి బట్టలు లేవు. మధ్యాహ్న భోజనం కూడా సరిగా నిర్వహించడంలేదు. ఈ విధంగా అన్నింటినీ నిర్వీర్యం చేసి, ప్రభుత్వం తరపున ప్రతి జిల్లాలోనూ ఇటీవల విద్యా సంబరాలు చేశారు. పిల్లలు బాగుపడినప్పుడు, విద్య మెరుగుపడినపుడు సంబరాలొస్తాయి. గతంలో చంద్రబాబునాయుడుగారు ప్రత్యేక కార్యక్రమం ద్వారా లక్షా అరవైవేలమంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలిస్తే, ఈ రోజు ఎంతో మంది ఉద్యోగార్థులుండగా ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీలు ఎన్ని ఉన్నాయో ఒకసారి పరిశీలించండి.

రెసిడెన్షియల్ పాఠశాలలన్నారు. గతంలో ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు సాంఘిక సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. మరి ఈరోజు వాటిని గమనిస్తే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో 3000, సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో 2,056 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉపాధ్యాయులే లేనపుడు పిల్లలకు చదువెట్లా వస్తుంది? దానిగురించి ప్రభుత్వం ఎందుకు ఆలోచన చేయదు? కానీ విద్యా సంబరాలు మాత్రం ప్రభుత్వం తరపున గొప్పగా జరుగుతున్నాయి. ఇటీవల ఎండాకాలంలో రెండు నెలలు సెలవులొస్తే, పాఠశాలలకవసరమైన రిపేర్లు ఎందుకు చేసుకోలేదు? కేవలం మారుమూల గ్రామాలలో అక్కడి గ్రామాధిపతుల ఎద్దులు, గేదెలు ఆ

పాఠశాలలో ఉంటున్నాయి తప్ప పిల్లలను మాత్రం చెట్ల కింద పెట్టి ఉపాధ్యాయులు చదువు చెప్తున్నారు. ఇదీ ప్రభుత్వం ఎస్.సిల మీద చూపిస్తున్న శ్రద్ధ.

ఇక వైద్యం గురించి చెప్పాల్సి వస్తే ప్రభుత్వ దవాఖానాలు ఏ విధంగా ఉన్నాయో మనందరికీ తెలిసిందే. మందుల కొరత, వైద్యుల కొరత చాలా భయంకరంగా ఉంది. అక్కడ మందులే లేవు. వైద్యులే లేరు. కానీ ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆసుపత్రులకు మాత్రం ఈ ప్రభుత్వం చాలా బలంగా చేయూతనిస్తోంది. అదే డబ్బుతో ప్రభుత్వ ఆసుపత్రులను బాగుచేస్తే పదిమంది బాగుపడతారు. ఎస్.సి, ఎస్.టిలు ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్తారు. గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులకు ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ ద్వారా చేస్తామన్నారు. కానీ ఒక పేషెంట్‌తో ఇద్దరు, ముగ్గురు అటెండెట్లు వెళ్ళాల్సిన అవసరముంది. మరి వాళ్ళయొక్క జమాఖర్చులు ఎవరు భరిస్తారు? వాళ్ళే భరించాలి. వాటికి అప్పులు చేసుకోవాల్సిందే. ఆ అప్పులు సంవత్సరమంతా తీర్చాల్సిందే. కాబట్టి కార్పొరేట్ ఆసుపత్రుల మీద మీకున్న అభిమానం, వాటికిస్తున్న చేయూత ప్రభుత్వ ఆసుపత్రులమీద చూపిస్తే పదిమంది ఎస్.సి, ఎస్.టిలకు సహాయం చేసినట్లుంటుంది. సకాలంలో వారి అనారోగ్యానికి కూడా చికిత్స చేయించుకోవడానికి వీలవుతుంది.

గృహనిర్మాణ పథకం గురించి మాట్లాడాల్సి వస్తే, ఈ పథకం ఏ విధంగా అమలుజరుగుతోందో ప్రభుత్వం తెలుసుకోవాలి. రచ్చబండలో ఎవరైతే దరఖాస్తులు పెట్టుకుంటారో వాళ్ళకి మాత్రమే ఈ పథకం. ఈ రచ్చబండ కార్యక్రమాలు కూడా మోహినీ అవతారంలాగా జరుగుతున్నాయి. తమ అనుయాయులకు, తమ కార్యకర్తలకు ఇవ్వడమే కాక, ఒక్కొక్కళ్ళకి నాలుగైదు ఇళ్ళకు అనుమతులిస్తున్నారు. ఒక పెద్ద ఇల్లుకట్టుకుని నాలుగు ఫోటోలు తీసి, నాలుగు ఫోటోలకు నాలుగు బిల్లులు చేస్తున్నారు. వారి అనుయాయులకు మాత్రం మంజూరు చేయించుకుని మిగిలిన ఎస్.సిలందరికీ పెండింగ్‌లో పెడుతున్నారు. ఇటీవల ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు సమావేశం నిర్వహిస్తే ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో తెలిసింది. గృహనిర్మాణ పథకంలో ఎస్.సిలకు ఇచ్చిన ఇళ్ళన్నీ కూడా చాలావరకూ పెండింగ్‌లో ఉన్నాయి. ఈ రకమైన గృహనిర్మాణానికి కూడా ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌లోనుండే కదా నిధులు చెల్లించేది. రాబోయే కాలంలో పాత బాకీలే చెల్లించనపుడు కొత్త ఇల్లు ఏ విధంగా కట్టిస్తారో ఒక్కసారి ఆలోచన చేయాలి. చాలావరకు పునాదుల స్థాయిలోనే ఆగిపోయయి. సిమెంట్, స్టీల్, ఇసుక ధర ఎంత పెరిగిందో కూడ ఆలోచన చేయాలి. మీరిచ్చేడబ్బులతో బీదవారైన ఒక ఎస్.సి, ఎస్.టి ఇల్లు కట్టుకోగలరా? ఒక మండలంలో ఎక్కడో మారుమూల గోడౌన్‌లు పెట్టారు. ఆ గోడౌన్ నుండి సిమెంట్ కానీ, స్టీల్ కానీ తీసుకురావడానికి ఎంత ఖర్చవుతుంది? ఆ రవాణా ఖర్చును ఎవరు భరిస్తారు? గతంలో ఇచ్చిన ఇళ్ళన్నీ కూడా పడిపోయే పరిస్థితిలో ఉంది. మీరు ఎస్.సి, ఎస్.టిలను ఆదరించి గృహనిర్మాణ పథకం ద్వారా వారికి కావలసిన సహాయ సహకారాలు ఎక్కడ అందిస్తారో, ఏ విధంగా అందిస్తారో సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు తప్పనిసరిగా తెలియజేయాలి.

త్రాగునీరు విషయానికివస్తే, భూగర్భ జలాలన్నీ ఎండిపోయి అలో రామచంద్రా అనే పరిస్థితిలో ఉంటే, త్రాగునీటికి కూడా ఈ యొక్క సబ్‌ప్లాన్ నిధులలోనే పెట్టారు. నీళ్ళులేక చాలా బోర్లు ఎండిపోయాయి. ఎక్కడో ఒకచోట ఓవర్ హెడ్ ట్యాంక్ కడితే, ఎస్.సి కాలనీలకు వచ్చే నీటి పైపులన్నీ కూడా ధ్వంసమయ్యాయనీ, ఇటీవల ప్రజా ప్రతినిధులు ఎస్.సి, ఎస్.టి కాలనీలకు వెళ్ళినపుడు ప్రజా ప్రతినిధులు ఎంతమంది మొరపెట్టుకున్నారో ఒకసారి ఆలోచన చేయండి.

మ. 1.10

ఇటువంటి పరిస్థితి ఎక్కడా లేదు అధ్యక్షా.

(అంతరాయం)

మమ్మల్ని మాట్లాడనివ్వండి. మీరు ఇచ్చిన అంశాలే మేము మాట్లాడుతున్నాం.

SRI RUDRA RAJU PADMA RAJU: Chairman Sir, She is deviating the subject and she is also quoting wrong figures. Therefore, I request the Hon'ble Member to present the facts...

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : మాట్లాడడానికి అవకాశం ఇచ్చి, మధ్యలో ఎందుకు డిస్టర్బ్ చేస్తున్నారు. ఒక దళిత మహిళ మాట్లాడుతుంటే, మీకు అంత అలుసా?

శ్రీ బి. వెంకటేశ్వర్లు : మొదటిసారిగా మాట్లాడుతున్నారు, ఆవిడని మాట్లాడనివ్వండి.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, రాష్ట్రంలో ఎన్నో చేతి పంపులు పనిచేయకపోతే, ఈ విషయం ప్రభుత్వానికి పట్టదా? కనీసం ఆ చేతి పంపుల మరమ్మత్తులు కానీ, ఆ విధానానికి తోడు మరొక విధానం కానీ, ఏమీ చేయడంలేదు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఎప్పుడో చేతులు ఎత్తేశారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మంత్రులకు, ఎక్కడా కనెక్షన్లు కానీ, సరైన అవగాహన కానీ ఏమీ లేదు. మంత్రులు వచ్చినప్పుడు అన్నీ మంజూరు చేయాలని చెపుతారు, అధికారుల దగ్గరకు వెళ్ళి అడిగితే నో శాన్‌క్షన్ అంటారు. కారణం నిధులు లేవు. అసలు నిధులు ఎక్కడ ఉన్నాయి? ఒక్కొక్క బోరును కనీసం 450 అడుగుల లోతుకు త్రవ్వినా కూడా నీరు రాని పరిస్థితులు ఉంటుంటే, ప్రభుత్వం 150 అడుగుల వరకూ డబ్బులు ఇస్తోంది, మిగిలిన అడుగులకు డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయి? అవి ఏ రకంగా సరిపోతాయి. త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. కాబట్టి, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో త్రాగునీటికి సంబంధించి శాశ్వత నీటి పథకాలను పెట్టాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరొక అంశం జలప్రభ అన్నారు. అమ్మో, ఇందులో ఎంత మోసం అధ్యక్షా. అందులో ఇందిరమ్మను జోడించి ఇందిరా జల ప్రభ అన్నారు. పై లోకంలో ఉండి ప్రతిదానికీ నా పేరు పెట్టి ప్రజల చేత తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిస్తున్నారని, వీళ్ళకోసమా నేను బలైందని ఆవిడ ఆత్మ ఘోషిస్తోంది. ఎందుకంటే, జల ప్రభలో బ్లాక్‌లన్నారు, ఐదుగురు రైతులు రెండు ఎకరాలు కలిగి ఉన్నవారిని ఒక బ్లాక్ అన్నారు. ఈ ప్రభుత్వాన్ని గురించి ఏడుస్తోంది.

మిస్టర్ ఛైర్మన్ ః ఆవిడకు ఇందిరాగాంధీగారి మీద అభిమానం చాలా ఎక్కువ. ఎందుకంటే, 1989లో మంత్రిగా పనిచేశారు.

శ్రీమతి పమిడి శమంతకమణి ః అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లాగా ఇప్పటి ప్రభుత్వం లేదు. అప్పుడు చాలా బావుంది. మేము ఎంతో డెడికేటెడ్‌గా చేసే వాళ్ళం. ఇప్పటిలాగా పర్సెంటేజ్‌లు, లెటర్లు, మాకు అభిమానాలు లేవు. మేము ఏం చేసినా ప్రజలకే చేశాం. జలయజ్ఞం, జలప్రభ అన్నారు, అసలు జలమే లేకపోతే ఇక ప్రభ ఎక్కడ నుంచి వస్తుంది అధ్యక్షా ! మొన్ననే మా జిల్లా మంత్రిగారితోపాటు నేను ఒక కార్యక్రమానికి వెళ్ళాను. ఆయన జల ప్రభ గురించి చెప్పమని అధికారులతో అన్నారు. వాళ్ళు నాలుగు బ్లాకులు గుర్తించామని చెప్పారు. అంటే, 40 ఎకరాలు. ఆ 40 ఎకరాలలో మామిడి చెట్లు నాటామని చెప్పారు. అందులో ఎన్ని చెట్లు బ్రతికాయని మంత్రిగారు అడిగితే, ఏమీ బ్రతకలేదనీ, అన్నీ చచ్చిపోయాయని చెప్పారు. ఎందుకంటే, అధ్యక్షా, మనకు ఒక సామెత ఉంది, 'మొగుడు కొట్టినందుకు కాదు, తోడికోడలు నవ్వినందుకు ఏడ్చింది' ఎందుకంటే, ఆ రోజున మంత్రిగారి ప్రక్కన నేను ఉన్నాను కాబట్టి. ఆయన ఎంతో బాధపడి, మిమ్మల్నందరినీ సస్పెండ్ చేస్తాను, మీరు మామిడి చెట్లను ఎందుకు బ్రతికించలేదని అన్నారు. వాళ్లు నీళ్లు లేవని చెపితే, ఒక బిందెకు రూ.36లు ఇస్తామని అన్నాను కదా, అది ఏమైందని ఆయన అన్నారు. వెంటనే అక్కడ ఉన్న ఒక ఎస్.సి. కాంట్రాక్టరు లేచి సార్, రూ.2,300లు బిల్లు పెండింగులో ఉంది, నేను ఏ విధంగా నీళ్ళను తోడగలనని అన్నారు.

(సభలో సభ్యుల నవ్వులు)

ఈ మధ్య టి.వి.లో ఒక యాడ్ వస్తోంది. ఒక చిన్నమ్మాయి ఒక పుల్లకు గాలి బుడగను పెట్టుకుని పరిగెత్తుతూ ఉంటుంది. అప్పుడు ఒక ముసలాయను, మరొక వ్యక్తి మోటారు సైకిలుపై వెడుతూ ఉంటే, ఈ అమ్మాయి ఆ బండి వెనకాల పరిగెత్తుకుంటూ వెడుతుంటే మధ్యలో ముఖ్యమంత్రిగారు నవ్వుతూ మరొక గాలి బుడగను ఇస్తారు. అంటే, అమ్మా ! నువ్వు చిన్న వయస్సులోనే బాగా తెలుసుకున్నావు, ఈ పథకం గాలి బుడగ వంటిది. ఈ పథకం శాశ్వతమైనది కాదు తల్లి అన్నారు. అంటే, ఈ గాలి బుడగ

ఎప్పుడైనా ఠపామని అన్నా, లేక తుస్సుమని అన్నా అంటుంది. కాబట్టి, ఈ జల ప్రభ పథకం మాత్రం శాశ్వతమైన పథకం కాదు తల్లీ, చిన్న బాలిక అయినా బాగా కనుక్కున్నావమ్మా అని ఆయన నర్మగర్భంగా నవ్వడం గమనించాను. అటువంటి జల ప్రభ పథకాన్ని ఈ ఎస్.సి., ఎస్.టి.లకు పెట్టారు.

మిస్టర్ ఛైర్మన్ ః శాశ్వతమైన పథకాలు ఏమిటో చెప్పండి.

శ్రీమతి పమిడి శమంతకమణి ః వాళ్ళకి శాశ్వతంగా ఎక్కడైనా స్ప్రింక్లర్సును డ్రిప్ ఇరిగేషన్ క్రింద పెట్టారా? అవి ఎక్కడ ఇస్తున్నారు, అసలు ఎక్కడా ఇవ్వడం లేదు. నేను ఈ రోజు మీతోపాటు అన్ని ప్రాంతాలకు వస్తాను, ఎక్కడైనా కానీ, డ్రిప్ ఇరిగేషన్...

మిస్టర్ ఛైర్మన్ ః ఎక్కడైనా మీరు సంపాదించిన సంపద శాశ్వతం కాదు. ఆస్థి సంపద కాదు. మీరు గడించిన కీర్తి , నడవడి ఆ సంపదే శాశ్వతం. మీరు గతించిన తరువాత ఆ సంపదే శాశ్వతంగా ఉంటుంది.

శ్రీమతి పమిడి శమంతకమణి ః నేను చెప్పేది కూడా అదే సార్. ఎస్.సి., ఎస్.టి.లకు మీరు ఇచ్చే సంపదే శాశ్వతం. భవిష్యత్తులో ఈ పథకం గురించి అందరూ అనుకోవాలి. ఇటువంటి గాలిబుడగలు ఇవ్వడం ఏమిటి? ఈ గాలిబుడగల సాంప్రదాయం ఎక్కడ నుంచి వచ్చింది? మేఘమథనం, జలప్రభ ఫెయిల్ అయిపోయాయి. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్ ఏమీ లేవు. ఎవరైనా వచ్చినప్పుడు ఒక ప్రజాప్రతినిధి దగ్గర అప్లికేషన్లు ఉంటాయి.

(అంతరాయం)

అధ్యక్షా, గతం గురించి ఎందుకు, మేము ఏమీ మీ లాగా ఆర్భాటాలు చేయలేదు. మేము చేసేది శాశ్వతమైన ప్రణాళిక. ఇందులో పని తక్కువ, ఆర్భాటం ఎక్కువ. అమ్మ హస్తం అన్నారు. అబ్బ, ఎంత అన్యాయం అధ్యక్షా. ఇంత పెద్ద వెడల్పుగా, పెద్ద సంచి పెట్టారు. తల్లి పేరు చెప్పి, పిల్లల కడుపు కొడుతున్నారు, అది అమ్మ హస్తం కాదు. ఆ సంచి నిండాలంటే, ఈ రోజుల్లో దాదాపు రూ.3, 4 వేల రూపాయలు ఖర్చు పెడితే తప్ప ఆ సంచీ నిండదు. ఆ అమ్మ హస్తం కూడా ఎస్సీలకే. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఈ అంశాలన్నీ సబ్‌ప్లాన్‌లోనే ఉన్నాయి, కావాలంటే మీరు చదువుకోండి.

(అంతరాయం)

అధ్యక్షా, నేను అమ్మహస్తం గురించి ఎందుకు చెప్పానంటే, ఎస్సీ, ఎస్టీలకు ఏమైనా లాభం చేకూరుతుందనే ఉద్దేశ్యంతోనే మాట్లాడుతున్నాను. ఇందులో 9 దినుసులు అన్నారు, కానీ అందులో వచ్చేవి 5 దినుసులే.

అధ్యక్షా, మిగిలిన సభ్యులు నిజాలు బయటకు వస్తున్నాయని బాధపడుతున్నారు. ఆ సంచీలో బ్రాండెడ్ పసుపు పొడి, కారం పొడి పెట్టారు. అంత ఖరీదు పెట్టి, ఆ పొట్లాలు కొనే బదులు ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన డ్వాక్రా గ్రూపు మహిళలకు ఈ కార్యక్రమాన్ని అప్పగించినట్లయితే, వారికి ఉపాధి కల్పించినవారవుతారు. ఈ పథకం వలన చాలా దారుణాలు జరుగుతున్నాయి, కావాలంటే, మీకు అవన్నీ చూపిస్తాను. ముఖ్యంగా నిత్యావసర వస్తువులకు సంబంధించి ఎంతమంది ఎస్సీ, ఎస్టీలకు రేషన్ కార్డులు ఉన్నాయని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. వాళ్లు రేషన్లు లేక ఎంతమంది బాధపడుతున్నారో చూడండి. బియ్యం, గోధుమలు ఏమీ సరిగ్గా లేవు. కిరోసిన్ కూడా అక్రమంగా ప్రక్కదారిన తరలిపోతోంది. వాటిని నివారణ చేస్తే ఎస్సీలు, ఎస్టీలు బ్రతికేది. వారికి గ్యాసు కూడా ఉండడం లేదు. ఆ రోజుల్లో గ్యాసు ఇచ్చారు, ఇప్పుడు ఇవ్వడం లేదు. ఈనాటికీ ప్రజలు కట్టెల పొయ్యిమీదే వంట చేస్తున్నారు.

మరొక అంశం ఏమిటంటే, గతంలో లిడ్ క్యాప్ అని పెట్టి, ఎస్సీ, ఎస్టీలకు ఉపాధి కల్పన చేయడం జరిగింది. అది మా కులవృత్తి. లిడ్‌క్యాప్ ద్వారా మేజర్, మైనర్ పార్కులను జిల్లాల వారీగా పెట్టారు. ఈరోజున అవన్నీ ఏమైనాయి? ఈ రోజున ఆ లిడ్‌క్యాప్‌ను నిర్వీర్యం చేశారు. ఆ రోజున లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలన్నీ ఈనాడు నిరుపయోగంగా ఉండి, అసాంఘిక శక్తులకు అడ్డాలుగా అవి నిలబడ్డాయి. లిడ్‌క్యాప్‌ను ఎందుకు నిర్వీర్యం చేశారు, అది మా కులవృత్తి. అందులో చాలామంది యువకులు చర్మకారులు శిక్షణ పొంది ఉపాధి కల్పించుకుంటుంటే దానిని కూడా నిర్వీర్యం చేశారు.

ఇక ఎస్సీ, ఎస్టీలకు అసలైన గుండెకాయ కార్పొరేషన్. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఈ రోజున ఏ విధంగా ఉంది, దానిని ఎలా నిర్వీర్యం చేశారో ఒకసారి పరిశీలించండి. ఆ కార్పొరేషన్‌కు వెడితే నిధులే లేవన్నారు. అసలు కమీషనరేటే లేదన్నారు. కొన్ని వేల కోట్ల రూపాయలను దారి మళ్ళించారు. ఆ నిధులను కార్పొరేషన్‌కు పంపక, జలయజ్ఞానికి, రింగు రోడ్డుకు, హుస్సేన్‌సాగర్‌ను పరిశుభ్రం చేయడానికి, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు ఆ నిధులను మళ్లించారు.

1.20pm

యస్సీ యస్టీల నిధులు ఎలా మళ్లిస్తారు? ముందే మేము బీదోళ్లం . మా డబ్బు ఎందుకు అవసరమైంది? మందకృష్ణ మాదిగ గారు అడిగినపుడు ఎవ్వరూ కూడా దానికి రిప్లై ఇవ్వలేకపోయారు. కార్పోరేషన్‌ను ఎందుకు బలోపేతం చేయకూడదు? దాని గురించి ఏమీ ఆలోచన చేయలేదు. మొన్న జరిగిన స్టాండింగ్ కమిటీ మీటింగులో అన్నీ మాట్లాడారు గానీ ఈ కార్పోరేషన్ గురించి మాట్లాడలేకపోయారు. మా నిధులను దారి మళ్లిస్తున్నారు, ఇతర శాఖలకు మళ్లిస్తున్నారు. ఒక విఐపి వస్తే యస్సీ కార్పోరేషన్

డబ్బు ఖర్చు పెడతారు, ప్రభుత్వ వాహనాల మరమ్మత్తులకు కూడా యస్సీ కార్పోరేషన్ డబ్బులే గానీ ఇతర వాటిని వాడడం లేదు. యస్సీ, యస్టీలంటే ప్రభుత్వానికి ఎంత కనికరమో దీన్ని బట్టి తెలిసిపో తోంది. ఇంకా మొసలి కన్నీరు కార్చకండి, యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తున్నామంటున్నారు, ఒక సంవత్సరంలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి మేము చేస్తామంటే అది కాదు, తొమ్మిది సంవత్సరాలుగా యస్సీ యస్టీ ల మీద లేని ప్రేమ ఈరోజు ఎలా వచ్చింది? నేను కోరుతున్నాను మంత్రిగారిని, శాశ్వత మైన ప్రణాళికను ఏర్పాటు చేయండి, బడ్జెటు అన్ని శాఖలకు అందే విధంగా, ఏ శాఖకు ఎంత డబ్బు మీరు వినియోగిస్తారో దాన్ని బడ్జెటులో చూపించండి. అరచేతిలో వైకుంఠం చూపించడం కాదు.

యస్టీల పరిస్థితి మరీ ఘోరంగా వుంది. వాళ్లు కొండలు, గుట్టల్లో ఉంటున్నారు, వారి జీవన విధానం సరిగా లేదు. ఆ కార్పోరేషన్‌ను ఎందుకు బలోపేతం చేయరు? వాళ్లు సాగు చేసుకుంటున్న భూములను సెజ్‌లకు ఇచ్చారు, ఇతర ప్రైవేటు కంపెనీలకు ఇచ్చారు. యస్సీ, యస్టీ కార్పోరేషన్ల ఉన్నతికి మీరు పాటు పడాలని, శాశ్వతమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయాలని, వాళ్లకు కేటాయించిన నిధు లను దారి మళ్లించకూడదని, ఫ్రీజ్ చేసిన రూ.2518కోట్లను ఈ కార్పోరేషన్లకు ఇచ్చి మా యస్సీ, యస్టీల అభివృద్ధికి పాటు పడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వరరావుః అధ్యక్షా, యస్సీ యస్టీ సబ్‌ప్లాన్ మీద మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. శ్రీమతి ఇందిరా గాంధీ గారి కల, యుపిఏ ఛైర్‌ప ర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారి ఆలోచన ప్రకారం మన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు, ఒక్క మాట చెప్పగానే భారతదేశంలో ఏ రాష్ట్ర ంలో లేని విధంగా, యస్సీ యస్టీలను అర్థం చేసుకుని రాష్ట్రంలో యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను. ఎక్కడా కూడా ఇటువంటి కార్యక్రమాలు లేవు. గత మార్చి నెలలో ఈ యస్సీ యస్టీ సబ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టడం, దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి గారి ఆలోచన ప్రకారం, యస్సీ యస్టీలపై వున్న ప్రేమను దృష్టిలో పెట్టుకుని సంబంధిత మంత్రిగారు చాలా యాక్టివ్‌గా, ప్రతిసారీ రెవ్యూ చేసి ఈరోజు బడ్జెటు కేటాయింపులు చేయడం జరిగింది. అనుకోని రీతిలో మూడు నెలల్లోనే హాస్టల్స్, రెసిడెన్షి యల్ కాలేజీలు, కమ్యూనిటీ హాల్స్ శాంక్షన్ చేయడం జరిగింది. దీన్ని యస్సీ, యస్టీలు ఎన్నడూ ఊహించ లేదు. యస్సీ, యస్టీలకు సిమెంటు రోడ్లు వేయడం, తాగునీటికి టాప్ ప్రయారిటీ ఇవ్వడమన్నది ఎన్నడూ మరచిపోలేరు. మాట ఇచ్చిన ముఖ్యమంత్రి గారు త్వరగా నెరవేర్చడంతో కార్యక్రమాలు ప్రజ ల్లోకి చురుకుగా పోతున్నాయి. మీరు గమనించండి, నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా కమ్యూనిట్ హాల్స్ వస్తున్నాయి. యస్సీ యస్టీ సబ్‌ప్లాన్ వల్ల తాగునీరు వస్తోంది, సిసి రోడ్లు, హాస్టల్స్,

ఎడ్యుకేషన్ వస్తున్నాయి. ఇన్ని గొప్ప కార్యక్రమాలు చేస్తుంటే మీరు ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం దేనికని అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు తన పరిపాలనలో వ్యవసాయమే దండగ అన్నారు.

(అనలేదని టిడిపి సభ్యులు ఈ సందర్భంగా బదులిచ్చారు. )

ఎన్నడూ ఊహించని రీతిలో జలప్రభ పథకం క్రింద బోర్లు వేయడం, పంపులు ఫిట్ చేయడం జరుగుతోంది. ల్యాండ్ డెవలప్‌మెంటు స్కీము క్రింద భూములను అభివృద్ధి చేసి సాగు చేసుకోవడానికి ముఖ్యమంత్రిగారు నిధులు కేటాయిస్తున్నారు. విపరీతమైన పంటలు పండుతున్నాయి. యస్సీ యస్టీలు కలలో కూడా చూడలేదు, అటువంటి పరిస్థితి నేడు ఉంది. చాలా సంతోషంగా ఉన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌ను అధ్యయనం చేస్తూ, తమ ప్రాంతంలో కూడా ఈ ప్లాన్‌ను అమలు చేయాలనే ఆలోచన చేస్తున్నాయి ఇతర రాష్ట్రాలు . మనం ఎన్నడూ ఊహించలేదు, జల ప్రభ క్రింద రూ.1800కోట్లు ఈరోజు ఖర్చు పెట్టి పంటలు పండించుకునే అవకాశం కల్పించారు. ప్రతి జిల్లాలో యస్సీ యస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతోంది. ఎన్నడైనా చేశారా, ఎవరైనా చేశారా చెప్పండి. గవర్నమెంటు తరపున గానీ, ప్రైవేటు తరపున గానీ ఈరోజు యస్సీ యస్టీలకు లక్షలు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. సంబంధిత మంత్రి గారు సభలోనే ఉన్నారు కాబట్టి వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పాలి. గతంలో హౌసింగ్ స్కీము క్రింద యూనిట్‌కు చాలా తక్కువగా రూ. 65వేలు, రూ.70వేలుండేది. దాన్ని ఈరోజు రూ.65వేల నుంచి ఒక లక్షా మూడు వేల రూపాయలకు పెంచారు. ఇంతకు ముందు సోదరీమణి మాట్లాడుతూ, హౌసింగ్‌ను పట్టించుకోలేదని, బిల్లుల చెల్లింపు జరగలేదన్నారు. ముఖ్యమంత్రిగారికి యస్సీ, యస్టీల మీద ప్రేమ ఉంది కాబట్టే, వీరిని పైకి తీసుకరావాలనే ఉద్దేశ్యంతో హౌసింగ్ స్కీములో యూనిట్ ధరను ఒక లక్షా మూడు వేల రూపాయలకు పెంచారు. ఈ విధంగా పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి గారికే దక్కింది. ఈరోజు హాస్టల్స్ విషయంలో గానీ, ఆరోగ్యశ్రీ విషయంలో గానీ ఎంతో చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లు, టిడిపి కి సంబంధించిన వాళ్లు, కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన వాళ్లు ఎంతో మందిని ముఖ్యమంత్రిగారి దగ్గరికి తీసుకెళ్లి ఆయన ద్వారా పేదలకు కార్పోరేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేయించారు, ఆవిధంగా చేయించిన ఘనత ముఖ్యమంత్రిగారిదేనని మనవి చేస్తున్నాను. ఎవరికీ లోటు లేకుండా, యస్సీ యస్టీలకు సంబంధించి ఆరోగ్యశ్రీ విషయంలో గానీ, ఎడ్యుకేషన్ విషయంలో ఆనీ, ల్యాండ్ డెవలప్‌మెంటు విషయంలో గానీ, హౌసింగ్ విషయంలో గానీ, ఈ విధంగా ప్రతి విషయంలో కూడా ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మీరు(ప్రతిపక్షాలు) ముఖ్యమంత్రిగారిని అభినందించాలి. మీరంతా గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి, ఈ విధంగా యస్సీ యస్టీలకు ఏ రాష్ట్రంలో చేశారో చెప్పండి. వేరే రాష్ట్రాలలో ఎక్కడా ఈవిధంగా యస్సీ, యస్టీలకు చేయలేదు కదా ! మూడు నెలల్లోనే మన బడ్జెటు శాంక్షన్ అయింది. ఏ

రాష్ట్రంలో జరగని విధంగా డెవలప్ చేస్తున్నారు. ముఖ్యంగా నేను కోరేదేమంటే – యస్సీ యస్టీ నిధులను ఆ కమ్యూనిటీలకే ఖర్చు పెట్టి డెవలప్ చేయాలని, దాన్ని ప్రత్యేకంగా మానీటర్ చేయాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఎకరం కనీసం రూ.5లక్షలుంది కాబట్టి ల్యాండ్ పర్చేజింగ్ స్కీముకు ఎక్కువ నిధులు కేటాయించి పెద్ద ఎత్తున టేకప్ చేయాలని కోరుతున్నాను. కూలీ పని చేసుకునే వాళ్లు సొంతంగా వ్యవసాయం/సాగు చేసుకునే అవకాశం ఉంది కాబట్టి ఈ స్కీముకు ఎక్కువ బడ్జెటు కేటాయించాలని కోరుతున్నాను.

1.30pm

అంతేకాకుండా, అడవులకు సంబంధించి స్థలాలు ఉన్నాయి. ఆయా స్థలాలను అక్కడున్న వారికి కేటాయిస్తే ఖచ్చితంగా అడవులు అభివృద్ధి చెందుతాయి. అలాగే, వారికి ఉపాధి కూడా దొరుకుతుందని మనవి చేస్తున్నాను. ఈ విధంగా మన రాష్ట్రంలో కనీ, వినీ ఎరగని రీతిలో గొప్ప కార్యక్రమం జరుగుతున్నది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: Tomorrow we will continue the discussion.

SRI C. RAMACHANDRIAH: Chairman Sir, today there is a Cabinet Meeting. Tomorrow we will continue the discussion.

SRI P.J. CHANDRA SHEKARA RAO: We will abide Sir.

MR. CHAIRMAN: I have allowed the discussion. Now, the House is adjourned to meet again tomorrow i.e. 18$^{th}$ June, 2013 (Tuesday) at 10-00 a.m.

(Then the House adjourned at 1-31 p.m.)